RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్

18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :310 శనివారం , మార్చి 07, 2026, పేజీలు -20 వెల :5/-

## మూడు వారాల్లో క్యాతన్‌పల్లి ఎన్నిక

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వివాదం పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు - మిగతా2లో




## ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

### మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్ప కళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న - మిగతా2లో



## యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

### అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత - మిగతా2లో

### బేగంపేట వాతావరణ శాఖ కార్యాలనికి

## బాంబు బెదింపు


### తనిఖీలు చేపట్టి ఫేక్ కాల్‌గా గుర్తింపు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఇటీవల విమానాశ్రయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేటలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. వాతావరణ శాఖ కార్యాలయానికి వచ్చిన ఈ బెదిరింపుతో పోలీసులు - మిగతా2లో

## ఎనుమాముల మార్కెట్లో మిర్చి రాసులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు భారీగా మిర్చి రావడంతో మార్కెట్ ఎరుపెక్కింది. వరుసగా రెండ్రోజుల నుంచి సుమారు 35 నుంచి 40వేల బస్తాల మిర్చి అమ్మకానికి వచ్చింది. ఈ సీజన్‌లో ఇదే అధికం. దీంతో యార్డులో ఎటు చూసినా మిర్చి బస్తాలే దర్శన మిచ్చాయి. మిర్చి ధరలు గత సంవత్సరంతో పోలిస్తే మెరుగ్గా ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - మిగతా2లో



## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

### సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి - మిగతా2లో



## ప్రజలను ఏమార్చే పాలన

### 99 రోజుల ప్రజాపాలన పై మండిపడ్డ హరీష్ రావు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని - మిగతా2లో



## త్వరలో తెలంగాణలో రాజకీయ పార్టీని స్థాపిస్తున్నాను

### భర్తతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న కవిత



తెలంగాణ పత్రిక ప్రతినిధి : త్వరలో తెలంగాణలో రాజకీయ పార్టీని స్థాపించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమలలో వెల్లడించారు. తన భర్తతో కలిసి కవిత శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువజామున శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో - మిగతా2లో

## సివిల్స్ ఫలితాలు విడుదల



తెలంగాణ పత్రిక ప్రతినిధి : సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్‌ఝున్ వాలా నాలుగో ర్యాంక్ - మిగతా2లో



## కెసిఆర్‌ను కలిసిన బాల్క సుమన్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం కలిశారు. ఇటీవల క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన బాల్క సుమన్ తొలిసారి కేసీఆర్‌ను - మిగతా2లో

## ఆంధ్రా బ్యాంకును మోసగించిన కేసు

బ్యాంక్ మోసం కేసులో సౌభాగ్య ఇస్పాత్ సంస్థ పై ఈడీ కొరడా

హైదరాబాద్ జోనల్ ఆఫీస్ ద్వారా రూ.26.86 కోట్ల ఆస్తుల అటాచ్

ఆంధ్రా బ్యాంక్ నుంచి నకిలీ పత్రాలతో భారీగా రుణాలు

నిధుల మళ్లింపు కోసమే తప్పుడు రికార్డుల సృష్టి

రికవరీ కాని మొత్తానికి సరిపడా ఆస్తులను జప్తు చేసిన అధికారులు

2లో

## మూడు వారాల్లో క్యాతన్ పల్లి ఎన్నిక

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అర్ధంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే క్యాతనపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ.. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆగిపోయింది.

## యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

-మొదటిపేజీ తరువాయి

ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు.

### బేగంపేట వాతావరణ శాఖ కార్యాలనికి బాంబు బెదింపు

-మొదటిపేజీ తరువాయి

ఈ బెదిరింపుతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. వెంటనే కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అయితే బాంబు బెదిరింపుతో కార్యాలయంలోని సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ కేంద్రానికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు కార్యాలయం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. నిత్యం వాతావరణ సమాచారంతో బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది ఈ ఆకస్మిక పరిణామంతో తీవ్ర టెన్షన్‌లో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బందిని కార్యాలయం బయటకు పంపినట్లు సమాచారం. ఇటీవల 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. ఇది కూడా అలాంటి ఆకతాయిల పని అయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం.

### త్వరలో తెలంగాణలో రాజకీయ పార్టీని స్థాపిస్తున్నాను

-మొదటిపేజీ తరువాయి

దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం కవిత మాట్లాడుతూ, నాలుగేళ్లుగా తాను పడుతున్న మనోవేదన వెంకటేశ్వరస్వామి వారి దయతో తీరిందని అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో శ్రీవారి మొక్కులు చెల్లించడానికి కాలినడకన వచ్చానని తెలిపారు. కవిత నిన్న రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, అక్కడి నుంచి తిరుపతి చేరుకున్నారు. ఆ తర్వాత అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు.

## ఆంధ్రా బ్యాంకును మోసగించిన కేసు

-మొదటిపేజీ తరువాయి

బ్యాంకు రుణాల మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ జోనల్ అధికారులు కీలక చర్యలు చేపట్టారు. సౌభాగ్య ఇస్పాత్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఐఐపీఎల్) కంపెనీకి చెందిన రూ.26.86 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. జప్తు చేసిన ఆస్తుల్లో ప్లాట్లు, ఇళ్లు, ఇతర స్థలాలు ఉన్నట్లు ఈడీ తెలిపింది. ఆంధ్రా బ్యాంకు (ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)ను మోసగించి, బ్యాంకుకు నష్టం కలిగించారన్న అభియోగంపై సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు, విస్తరణ పేరుతో కంపెనీ డైరెక్టర్లు, ఇతర నిందితులు బ్యాంకు నుంచి టర్మ్ లోన్లు, వర్కింగ్ క్యాపిటల్ తీసుకున్నారు. అయితే, అర్హత కంటే ఎక్కువ రుణాలు పొందేందుకు నకిలీ స్టాక్ స్టేట్‌మెంట్లు, తప్పుడు ఆర్థిక నివేదికలు, ఫోర్జరీ పత్రాలను బ్యాంకుకు సమర్పించినట్లు విచారణలో తేలింది. తీసుకున్న రుణాలను వ్యాపార అవసరాలకు వాడకుండా.. ఇతర మార్గాల్లో దారి మళ్లించినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. సంబంధిత సంస్థల ద్వారా లావాదేవీలు జరిపినట్లు రికార్డులు సృష్టించి, కంపెనీ టర్నోవర్‌ను కృత్రిమంగా పెంచి చూపించారు. ఇలా మోసపూరిత మార్గాల ద్వారా సుమారు రూ.46.52 కోట్ల మేర నేరపూరిత ఆదాయాన్ని ఆర్జించినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో బ్యాంకు ఇప్పటికే రూ.15.52 కోట్లను రికవరీ చేసింది.

## కెసిఆర్‌ను కలిసిన బాల్క సుమన్

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో ఎంతో దైర్యంగా , సమర్ధవంతంగా పనిచేసి మెజారిటీ సభ్యులను గెలిపించు కున్నందుకు, కాంగ్రెస్ దౌర్జన్యాలను తిప్పికొట్టినందుకు బాల్కసుమన్‌ను అభినందించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతుంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరింపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్ ,ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు. చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులు పెట్టారు.సుమారు 16 రోజుల పాటు బెయిల్ దొరకకుండా అడ్డుపడ్డారు.

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎనుమాముల మార్కెట్లో మిర్చి రాసులు

-మొదటిపేజీ తరువాయి

కాగా, మార్కెట్‌లో మంచి నాణ్యత ఉన్న మిర్చికి గరిష్టంగా పలికిన ధరలు ఇలా ఉన్నాయి... తేజ రకం మిర్చి క్వింటాకు రూ.18,800, వండర్‌హాట్ రూ. 35వేలు, యూఎస్.341 రూ.21వేలు, దీపిక రూ. 30వేలు, ఎల్లోమిర్చి రూ.20 వేలు, సింగిల్‌పట్టి రూ.40వేలు, దేశీ మిర్చి రూ.40వేలు, తాలు క్వింటాకు రూ. 12వేలు పలికింది. ఇటీవల చపాట మిర్చి ధరలు బాగా పెరిగాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి. 2021-22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా ఉన్నాయి. గత నెల మొదటి వారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

-మొదటిపేజీ తరువాయి

ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయిం పులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులు తోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూర యినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వక పోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖర రావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54కోట్ల పరిహారం లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటు న్నారని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపించి, సర్వీసురోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత జీహెచ్ ఎంసీ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించటానికి సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

# ప్రజలను ఏమార్చే పాలన

-మొదటిపేజీ తరువాయి

రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయాఅంటూ నిలదీశారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ఎ÷-లాన్ అని విమర్శించారు. కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు.గత సీజన్ పంట బోనస్ ఇవ్వక చేతులెత్తేసారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారు.నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి రైతులకు వివరిస్తారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా మూసీ బ్యుటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారు. రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకున్న దరఖాస్తులు దిక్కు లేకుండా పోయాయని హరీశ్‌రావు విమర్శించారు. యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం అంటూ కొత్త పాట పాడుతున్నారని దుయ్యబట్టారు .అందని గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది బాధితుల సంగతేంటో చెప్పాలని,సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ అడ్డుకట్ట లాంటివన్నీ పత్రికల్లో పబ్లిసిటీ ఇచ్చుకునేందుకు పెట్టుకున్న పేర్లు తప్ప, ఇందులో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పేరిట చేస్తున్న మీ గారడీలను ప్రజలు గమనిస్తున్నారని, దుర్మార్గ పాలనను నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు

# సివిల్స్ ఫలితాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్ కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్), వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుదారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్‌లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# మదీనాగూడ హుడా కాలనీలో రోడ్డు గుంతలతో ప్రజలకు ఇబ్బందులు

**– స్థలాన్ని పరిశీలించిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం మార్చ్ 06,(తెలంగాణ పత్రిక)



మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో ఉన్న విద్యా వాణి హై స్కూల్ ముందు రోడ్డు మరమ్మత్తుల కోసం గుంతలు తవ్వి అలాగే వదిలేయడంతో అటుగా ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. స్థలాన్ని పరిశీలించిన నందనం విష్ణు దత్ రోడ్డు గుంతలలో డ్రైనేజీ నీరు చేరి నిల్వ ఉండడం గమనించారు. గుంతలు పూర్తిగా డ్రైనేజీ నీటితో నిండిపోవడంతో అవి కనిపించకుండా పోతున్నాయని, దీనివల్ల అటుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాలు మరియు కార్లు గుంతల్లో పడుతూ వాహనాలకు నష్టం కలుగుతోందని స్థానికులు తెలిపారు. అదేవిధంగా పక్కనే ఉన్న విద్యా వాణి హై స్కూల్ విద్యార్థులు కూడా డ్రైనేజీ నుంచి వచ్చే దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తించారు. ముఖ్యంగా పాఠశాల పరిసరాల్లో ఈ పరిస్థితి ఉండటం వల్ల విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నందనం విష్ణు దత్ వెంటనే జీహెచ్ఎంసీ అధికారులకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రోడ్డు గుంతలను తక్షణమే పూడ్చి రోడ్డు సురక్షితంగా మారేలా చర్యలు తీసుకోవాలని, అలాగే డ్రైనేజీ నీరు బయటకు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. అదే సమయంలో అక్కడ వ్యాపిస్తున్న దుర్వాసనను కొంతవరకు తగ్గించేందుకు బీజేపీ డివిజన్ నాయకులు స్వయంగా ముందుకొచ్చి బ్లీచింగ్ పౌడర్ తెప్పించి డ్రైనేజీ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో చల్లడం జరిగింది. దీంతో అక్కడి ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**– చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ధన్యవాదాలు తెలిపిన వెదిరె స్వప్న పర్శరాం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 06, తెలంగాణ పత్రిక



విలాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నిర్మించిన ఇంటికి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,నిరుపేదలకు సొంత ఇల్లు కలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా గ్రామానికి చెందిన వేదిర స్వప్నపర్శరాం కుటుంబం తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకున్నారు,ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉపసర్పంచ్ పొత్తూరి శైలజరాజు గార్ల ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం గారి కృషిని కుటుంబ సభ్యులు స్మరించుకుని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,తమకు సొంత ఇల్లు కలగడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు చేసిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ కళ్లేపల్లి సతీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం కనకయ్య,జూలపల్లి సంపత్ రావు,వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ,పోలె శేఖర్,జోగు శంకర్,గోల్కొండ సురేష్,సుంకపాక అనిల్,గ్రామ కార్యదర్శి మిరుదొడ్డి శ్రీనివాస్,గోల్కొండ శ్యామ్ బాబు,దమ్మ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 101కి కాల్ చేయండి

**– అగ్ని ప్రమాదాలు, ఫైర్ సేఫ్టీ గురించి విద్యార్థులకు అవగాహన**

కోదాడ, మార్చి 06(తెలంగాణ పత్రిక):



పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదాలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఫైర్ సేఫ్టీ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుండి 99 రోజులపాటు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రణాళిక ప్రగతి కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక శాఖ కోదాడ వారి సారధ్యంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ అధికారి ఎం. శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు గురించి అగ్ని నివారణ గ్యాస్ బండ ఉపయోగించి మంటలను ఆర్పే విధానాన్ని ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కల్పించినారు. ఇల్లు, వీధులు, విద్యాసంస్థలు, కార్యాలయాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 101 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఫైటర్స్ భాస్కర్, విజయ్ కుమార్, ప్రకాష్, శ్రీనివాసరావు ,రవి పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య, దేవరాజ్, బ్రహ్మచారి, కాజా మియా,వేణు కుమార్, చిన్నప్ప, కనకమ్మ, పద్మావతి, సరిత జానకిరామ్, బడుగుల సైదులు, శ్రీనివాసరావు, అశోక్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 6




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రత అంశంపై చర్చించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులు వార్డుల్లో తిరిగి డ్రైనేజీ వ్యవస్థ, నల్లా నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించారు.వార్డుల్లో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను కూడా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్ పర్సన్ వాణి, మున్సిపల్ కమిషనర్ స్పందన,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కన్నాపూర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

**– పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ.**

జగిత్యాల రూరల్,తెలంగాణ పత్రిక,మార్చ్ 6.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కన్నాపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.గ్రామ పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం,గ్రామ అభివృద్ధిపై గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరితో కలిసి పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్ర గ్రామ నిర్మాణానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలి అని గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శి,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తునికి శ్రీ నల్ల పోచమ్మ జాతర ఏర్పాట్లను పరిశిలించిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 మార్చి

తునికి గ్రామంలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో శుక్రవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతర ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా కౌడిపల్లి ఎస్ఐ అమర్, ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ సభ్యులతో కలిసి జాతర నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు.జాతర రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉండటంతో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అందజేత

**– ప్రతి సంవత్సరం 3 సార్లు రక్తదానం చేస్తూ ఆదర్శం**

కామారెడ్డి ,మార్చ్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో కృష్ణాజివాడి గ్రామానికి చెందిన తేజ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన అంకం బాలకిషన్ 14 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అంకం బాలకిషన్ వృత్తిరీత్యా ఆటో నడపడం జరుగుతుందని,ప్రతి సంవత్సరం మూడుసార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో యువకుల చేత రక్తదానం చేయిస్తూ ఎంతో ఆదర్శంగా నిలవడం జరిగిందని,నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బులు ఉన్న సాటివారికి సహాయం చేయాలంటే ఎంతగానో ఆలోచించడం జరుగుతుందని అలాంటి వారికి ఎంతో స్ఫూర్తిగా నిలవడం జరిగిందని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

## ప్రజా పాలన కార్యక్రమానికి పిలిచి అవమాన పరిచారు

**– మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య పై కౌన్సిలర్ల ఆగ్రహం**



కామారెడ్డి , మార్చి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉందని కౌన్సిలర్ లను పిలిచి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోగా కమిషనర్ ఒంటెద్దు పోకడ పోతున్నారని కామారెడ్డి బీజేపీ కౌన్సిలర్‌లు విమర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ కౌన్సిలర్‌లు మోటారీ శ్రీకాంత్, ఆకుల సుజిత మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఒంటెద్దు పోకడ విచారకరం అని, కొత్త పాలకవర్గం ఎన్నికై 20 రోజులు కావస్తున్న ఇప్పటికీ మున్సిపల్ పాలక వర్గ సమావేశం పెట్టలేదు అని అన్నారు. కనీసం అధికారులతో పరిచయ కార్యక్రమం పెట్టలేదు అని, వార్డు కౌన్సిలర్ లు సమస్యల విషయమై ఎవరికి చెప్పాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కూడా థూ థూ మంత్రంగా కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు బీజేపీ ఎప్పుడు ముందుంటుందని, సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమాన్ని బీజేపీ కౌన్సిలర్ లు వాకౌట్ చేసి నిరసన తెలియజేశారు.

# నిర్మల్లో ప్రజా పాలన ప్రజా ప్రణాళిక



నిర్మల్ జిల్లా( తెలంగాణ పత్రిక )మార్చ్ 06

నిర్మల్ పట్టణ సోఫి నగర్ కాలనీలో పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ అధికారులు సూచించారు. 'ప్రజా పాలన-ప్రజా ప్రణాళిక' 99 రోజులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్మల్ పట్టణం సోఫీ నగర్లో అధికారులు పర్యటించి కాలనీలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్య క్రమంలో షేక్ తహర్, లక్ష్మణ్ చిన్నయ్య నర్సింగరావు, సాయిబాబ ,సంతోష్,అహమద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా.

- స్త్రీ శక్తి భవనం, సిసి రోడ్ పనులకు శంకుస్థాపన
- సర్పంచ్ పాలకి సురేష్



కోదాడ,మార్చి06(తెలంగాణ పత్రిక):

స్త్రీ శక్తి భవనం భూమి పూజ కార్యక్రమంలో శుక్రవారం కోదాడ మండల దోరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు స్థానిక నెమలిపురి గ్రామ రోడ్డు సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహాయ సహకారంతో దోరకుంట గ్రామానికి మరింత నిధులు తీసుకొచ్చి అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తిపాక రమాదేవి, మహిళా సంఘం అధ్యక్షురాలు నీలవేణి, ఫాతిమా, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కారు డ్రైవర్ కి జైలు శిక్ష.

అనంతగిరి, మార్చి05(తెలంగాణ పత్రిక):

కారు ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో నిందితుడికి జైలు శిక్ష విధించిన సంఘటన అనంతగిరి పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం 2024 ఫిబ్రవరి నెల అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామ శివారు గోండ్రియాల వెళ్లే దారిలో గల నూతన బైపాస్ అండర్ పాస్ వద్ద కార్, ద్విచక్ర వాహన ఢీకొనగా ద్విచక్ర వాహనం నడుపుతున్న బండారు మోహన్ రావు, అక్కడికక్కడే మృతి చెందారు. వెనక కూర్చున్న వ్యక్తి బండారు పవన్ కు గాయాలయ్యాయి. పల్నాడు జిల్లాకు చెందిన కారును నడుపుతున్న షేక్ బాజీ కారును అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని మృతుని భార్య బండారు రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ అనిల్ రెడ్డి కేసు నమోదు చేయగా ప్రస్తుత ఎస్సై నవీన్ కుమార్ దర్యాప్తు పూర్తి చేసి కేసు అభియోగ పత్రాలను ఆధారాలతో సహా న్యాయస్థానం నందు ఫైల్స్ ను హాజరు పరుచగా కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి కేసు నందు సాక్షాదారాలను పరిశీలించి అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా కారు ను నడపడం వల్ల ప్రమాదం జరిగి ఒకవ్యక్తి మరణించాడని మరొక వ్యక్తి గాయపడినాడని నిర్ధారించి కారు డ్రైవర్ షేక్ బాజీ కి 15 నెలల పాటు జైలు శిక్ష 2,500 రూపాయల జరిమానా విధించడం జరిగింది. జరిమానా చెల్లించని యెడల అదనంగా మరో 15 రోజుల పాటు సాధారణ జైలు శిక్ష ఉంటుందని తీర్పును వెల్లడించారు. ఈ కేసు నందు ప్రాసిక్యూషన్ తరపున మహమ్మద్ గౌస్ పాషా ఏపీపీ కేసును వాదించారు. అందుకు పిసి ఏడుకొండలు, సీఈవో సహకరించగా కేసు వివరాలను అనంతగిరి ఎస్సై నవీన్ వెల్లడించారు.

# గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

- మల్టీపర్పస్ రద్దు చేయాలి
- గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ తొలగింపులు మానుకోవాలి

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 6.



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా జిల్లా సిఐటియు నాయకుడు నన్నే సాబ్ ఆధ్వర్యంలో పోతంగల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులు లేకపోవడంతో గేటుకు వినతి పత్రం అందజేసిన కార్మికులు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నేసాబ్, యూనియన్ అధ్యక్షుడు అర్జున్, నాయకులు సునీత, రవి, కిరణ్, సాయవ్వ, లలిత, రాచప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8000 కోట్లను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన బీసీ నాయకులు

జగిత్యాల జిల్లా (తెలంగాణ పత్రిక )



(తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8000 కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్.) తెలంగాణ రాష్ట్రంలో విద్యా సం॥ము ప్రారంభమై 9 నెలలు గడుస్తున్నా 18 లక్షల ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8000 కోట్లు గత 5 సంవత్సరాల నుండి చెల్లించకుండా పెండింగ్లో ఉండడం వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయడంలో ఆలస్యం జరుగుట వలన వారి తల్లిదండ్రులు నానా అవస్థలకు గురి అవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వము పేద విద్యార్థులకు చెల్లించవల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించక పోవడం వల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళలేక పోవుచున్నారు. కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యకు దూరమయ్యే ప్రమాదము ఉంది. కావున వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. గాంధీ విగ్రహానికి 5000 కోట్లు ఖర్చు పెడతామని చెబుతున్న ప్రభుత్వము 5 సంవత్సరాల నుండి విద్యార్థులకు చెల్లించవల్సిన 8000 వేల కోట్లను చెల్లించకపోవడం చాలా దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బిసిలకు అన్ని విధాల ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న వైఖరి చాలా దారుణంగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వము కూడా ఈ మాదిరిగా వ్యవహరించలేదు. పేద విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్ళాలంటే నానా ఇబ్బందులకు గురి కావల్సివస్తుంది. వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారినాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన చెందుతున్నారు. కావున వెంటనే ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసిజిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్ , బీసీ నాయకులు. వెన్న మహేష్ జిల్లా బీసీ నాయకులు అరె శంకర్ ,రాపర్తి రవి. జగిత్యాల పట్టణ బిసి రాష్ట్ర యూత్ ఆర్గనైజ్ యూత్ కోఆర్డినేటర్ హృషికేస్ బిసి బీసీ నాయకులు. కాసారపు సతీష్ గౌడ్ పంజాల ఫాల్కన్ సత్యనారాయణ, పాపన్న శ్రీనివాస్, పిండేరు శ్రవణ్ కుమార్, సాల్వేరు రాజేశం, ధ్యావనపెల్లి శంకర్, తదితరులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# లాయర్ల రిలే నిరాహార దీక్షకు బీజేపీ సంఘీభావం

గోదావరిఖని, మార్చి 6(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).



పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. సీఐ ఇంద్రసేనారెడ్డి న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడికి ప్రయత్నించారని ఆరోపిస్తూ లాయర్లు ఈ దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ దీక్షకు మద్దతుగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి సంఘీభావం తెలిపారు. పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి న్యాయవాదులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ సీఐ ఇంద్రసేనారెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొందరు రాజకీయ నాయకులు ఆయనకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల సమయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూల్చివేతల సమయంలో కూడా చాలా మంది ఆయన తీరుతో మానసిక ఒత్తిడికి గురయ్యారని అన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. తక్షణమే సీఐ ఇంద్రసేనారెడ్డిని విధుల నుంచి తప్పించాలని ఆమె బహిరంగంగా డిమాండ్ చేశారు. న్యాయవాదుల పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ మరియు మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మెరుగు నరేష్ గౌడ్,ఊరగొండ అపర్ణ, మామిడి వీరేశం, రాజ్ కుమార్ చారి, జక్కన బాలు,కళ్యాణ్, తడగొండ నరసన్న, అంకరి భరత్,సునీల్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం అందజేసిన పోతంగల్ దాతలు

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 6.




బీర్కూర్ మండల కేంద్రంలో లైయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 "డి" లైన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆ శిబిరంలో రక్తదానాన్ని అందజేయటానికి సమయం అనుకూలించకపోవడంతో పోతంగల్ మండల కేంద్రానికి చెందిన యువకులు సుధాం నవీన్ గంధపు సాగర్ నిజామాబాద్‌లోని బ్లడ్ కేంద్రం నందు బీర్కూర్ లైన్స్ క్లబ్ వారి సహకారంతో బ్లడ్ కేంద్రానికి వెళ్లి స్వచ్ఛందంగా రెండు యూనిట్ల రక్తదానాన్ని అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సుధాం నవీన్ గంధపు సాగర్‌కు బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ నిజామాబాద్ బ్లడ్ కేంద్రం యాజమాన్యం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సితాల రమేష్ మాట్లాడుతూ మన శరీరంలో ప్రవహించే రక్తం కేవలం మనకోసమే మాత్రమే కాదు అది ఎవరికో ఒకరి గుండెను కొట్టుకునేందుకు కారణం కావచ్చు అని పేర్కొన్నారు. మనకు చిన్న సహాయం అనిపించిన రక్తదానం వారికి మాత్రం కొత్త జీవితం కొత్త ఆశ కొత్త ఉదయం అని కొనియాడారు. డబ్బు లేకపోవచ్చు సమయం ఇవ్వక పోవచ్చు ఒక యూనిట్ రక్తదానం ఇచ్చి ఒక కుటుంబానికి చిరునవ్వుని ఇవ్వగల మని ఈ సందర్భంగా తెలియజేశారు." రక్తదానం మహాదానం ఎందుకంటే అది ప్రాణదానం" అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ సుధాం నవీన్ గంధంపు సాగర్ నిజామాబాద్ బ్లడ్ కేంద్ర యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం





- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.

గోదావరిఖని, మార్చి 6(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా సంక్షేమం, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, ఉపాధి వంటి కీలక రంగాల్లో స్పష్టమైన కార్యాచరణను చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలుఅందిస్తున్నామని తెలిపారు. ప్రతి వారం ఒక ముఖ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పారదర్శక పాలనతో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల కృషి

- హుజుర్ నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని ఆర్ అండ్ బి రహదారులకు మహర్దశ.
- హుజూర్నగర్ 62 కోట్లతో 15 గ్రామాలకు, కోదాడ నియోజకవర్గం 30 కోట్లతో నిర్మాణం పనులు
- 49 కిలో మీటర్ల సింగిల్ రహదారులకు డబుల్ రోడ్ల ఏర్పాటుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్
- రూ 130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

కోదాడ, మార్చి06(తెలంగాణ పత్రిక):

హుజుర్ నగర్ , కోదాడ నియోజక వర్గాల రహదారులకు మహర్దశ పట్టింది. సింగిల్ రహదారులుగా ఉన్న 49 కిలో మీటర్ల రహదారిని డబుల్ రోడ్లుగా చేసేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు పట్టుబట్టి సింగిల్ లైన్ రోడ్లను ను డబుల్ లైన్ రోడ్లు గా మార్చేందుకు చేసిన కృషి ఫలించింది. ఇందుకు గాను పాలనా పరమైన అనుమతులతో పాటు ప్రభుత్వం ఏక కాలంలో మేజర్ డిస్ట్రిక్ రోడ్ ప్లాన్ (ఎం డి ఆర్) కింద 130 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాలలోకి వెలితే హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో రూ.62 కోట్లతో 26.50 కిలోమీటర్ ల పొడవున డబల్ రోడ్డు మంజూరు పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఈ నియోజకవర్గంలో 15 గ్రామాలకు ప్రయాణ సౌకర్యం సులువుగా మారనుంది. అదేవిధంగా కోదాడ నియోజకవర్గ పరిధిలో రూ.68 కోట్లతో 22.60 కిలోమీటర్ ల పొడవున డబల్ రోడ్డు ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు లభించాయి. తద్వారా నియోజకవర్గంలోని 9 గ్రామాలకు రాక పోకలు సులువు కానున్నాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురనగర్, కోదాడ నియోజకవర్గాల పరిధి లోని సుమారు 49.10 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ రోడ్డును డబల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ ప్లాన్ (ఎండిఆర్) నిధుల ద్వారా రూ.130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుండి మార్చి 5 న ఉత్తర్వులు జారీ చేసింది.

హుజూర్ నగర్ నియోజకవర్గంలో :

రూ.32 కోట్లతో చింతలపాలెం నుండి కిస్టాపురం వరకు 9.20 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో చింతలపాలెం, శోభనాద్రిగూడెం, అడ్లూరు, తమ్మారం, కొత్తూరు, కిస్టాపురం గ్రామ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. అదేవిధంగా రామలక్ష్మిపురం నుండి



హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వరకు 3.80 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో రామలక్ష్మిపురం, యర్రారం , హుజూర్ నగర్ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.రూ.30 కోట్లతో అమరవరం నుండి కొత్త తండ వరకు 5.50 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో అమరవరం, అంజలిపురం తండ, కొత్తతండ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. గుడుగుంట్ల పాలెం నుండి ఎల్లాపురం వరకు 8.00 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో గుడుగుంట్ల పాలెం, ముసిఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. కోదాడ నియోజకవర్గం పరిధిలో రూ.30 కోట్లతో కోదాడ నుండి అనంతగిరి వరకు 6.60 కిలోమీటర్ల మేర ఏడు మీటర్ల నుండి పది మీటర్ల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కోదాడ, ఖానాపురం, అనంతగిరి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. రూ.24 కోట్లతో నేషనల్ హైవే 9 నుండి నేలమర్రి వరకు 10.00 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో తాడ్వాయి తండ, తాడ్వాయి, వెంకట్రాంపురం, నేలమర్రి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. అదే విదంగా రూ.14 కోట్లతో కాపుగల్లు నుండి దోరకుంట వరకు 6.00 కిలోమీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కాపుగల్లు, దోరకుంట ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. ఇదే విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబందిత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.

# దమ్మపేటలో ఘనంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ప్రారంభం





- పారిశుధ్య సిబ్బందితో కలిసి చీపిరి పట్టిన పాలకవర్గ సభ్యులు

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 06)

99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6 నుండి మార్చి 15 వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు మరియు యువకుల భాగస్వామ్యం తో మొదటి దశగా పారిశుధ్యం మరియు ఫైల్ క్లియరెన్స్ 10 రోజుల ప్రత్యేక డ్రైవ్ లో శుక్రవారం దమ్మపేట పంచాయతీ పారిశుధ్య సిబ్బందితో కలిసి పాలక వర్గ సభ్యులు, కార్యదర్శి దమ్మపేట ప్రధాన సెంటర్ బాలాజీనగర్ రోడ్డుకు ఇరువైపుల చెత్తను తొలగించి శుభ్రం చేసే డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ కార్యదర్శి బండి అనంత్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం నుండి 10రోజుల పాటు రోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తాము అని, ముఖ్యంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సన్నాహక సమావేశం, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ప్రజా సంస్థల శుభ్రత, చెత్త వేరు చేసి సేకరణపై అవగాహన కార్యక్రమం, వీధులు మరియు డ్రెయిన్ల శుభ్రపరచడం, మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడం మరియు నిరుపయోగ బావులు/బోర్లు మూసివేత, గ్రామపంచాయతీ స్థాయి సమావేశం, శుక్రవారం - డ్రై డే, నర్సరీ మరియు వీధి కుక్కల నియంత్రణ, సన్మానం మరియు ఆరోగ్య శిబిరం, ఓరియెంటేషన్ శిక్షణ, ప్రణాళిక మరియు అమలు మొదలగున్నవి నిర్వహిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాస రావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, బత్తుల సాయి, చాట్ల శ్రీను, ధర్మసోతు పద్మ, బద్దె వెంకటలీల, చిన్నశెట్టి నాగలక్ష్మి, పూనెం పోలమ్మ, దాసరోజు రామారావు, విజయ్, సింగ్, గణేష్, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దమ్ము పేటలో కామ్రేడ్ మోరంపూడి పుల్లారావు ద్వితీయ వర్ధంతి సభ

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 6



6--3-2026. శుక్రవారం వారం నాడు. మండల కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పూర్వపు సత్తుపల్లి డివిజన్ మాజీ కార్యదర్శి అమర జీవి. కామ్రేడ్ మోరంపూడి పుల్లారావు గారి ద్వితీయ. వర్ధంతి. సభ. మాజీ జిల్లా. కమిటీ సభ్యులు. దొడ్డాలక్ష్మినారాయణ అధ్యక్షతన జరిపారు. మొట్టమొదట. పుల్లారావు చిత్రపటానికి. మండల కార్యదర్శి. మోరంపూడి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు తరువాత జరిగిన సభలో. దొడ్డాలక్ష్మినారాయణ. మోరంపూడి శ్రీనివాస రావులు. మాట్లాడుతూ కామ్రేడ్ పుల్లరావు. ఉక్కు క్రమశిక్షణ కలిగిన. నాయకుడు. ప్రజల మనిషి అనిఅన్నారు. ప్రపంచంలో నే మహత్తరమైన గొప్ప సిద్ధాంతం కలిగిన. మార్క్సిస్టు.పార్టీలో చేరి ఎర్ర జెండా భుజాన వేసుకుని. తన ప్రాణం ఉన్నంతవరకు. పార్టీ అభివృద్ధికి కోసం ఎనలేని కృషిచేశారు. వ్యవసాయ కార్మికులు కొరకు పారిశ్రామిక కార్మికుల కొరకు రైతుల కొరకు వారి వారి సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ప్రధానంగా ప్రధానంగా దమ్మపేట మండల సిపిఎం ఆఫీస్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని. ఒకసంవత్స నర కాలంలో. సుమారు 2000 మంది దాతలను కలిసి ఒక్కో దాత నుంచి ఐదు రూపాయలు నుండి ఒక్క లక్ష రూపాయలు వరకు విరాళాలుగా వసూలు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట డివిజన్ దమ్మపేట మండల పార్టీ ముఖ్య నాయకుల సహకారంతో దమ్మపేట కార్యాలయం నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించి పట్టు విడవ కుండ ఒకటిన్నర సంవత్సర కాలంలో బ్రహ్మాండమైన ఆఫీసు నిర్మాణం చేయించి ప్రారంభోత్సవం చేయించారని గొప్ప క్రమశిక్షణ కలిగిన నిబద్ధత కలిగిన కఠోరమైన శ్రమజీవి ఆదర్శనీయుడు మోరంపూడి పుల్లారావు అని ఘనంగా నివాళులర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ములకలపల్లి మండల కమిటీ సభ్యులు నిమ్మల మధు పూసుకుంట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ శాఖ సభ్యులు వార్డు మెంబర్లు ఉమేష్. దినేష్. మంగరాజు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు వెంకట్రావు పుల్లమ్మ మొత్తం తదితరులు పాల్గొన్నారు.

## చెరువు భూముల ఆక్రమణలు తొలగించిన అధికారులు



నిర్మల్ జిల్లా (తెలంగాణ పత్రిక ) మార్చ్06

నిర్మల్ పట్టణ మండలం కంచరోని చెరువు శిఖం భూముల ఆక్రమణలు అధికారులు తొలగించారు. చెరువు శిఖం భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయించే ప్రయతం చేయగా, సమాచారం అందుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఆ ప్రదేశానికి వెళ్లి ఆక్రమణలు తొలగించారు. అక్కడ వేసిన మొరం తీసివేశారు.

## పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి 16వ వార్డులో దోమల మందు పిచికారి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా ఎజాజుద్దీన్



కోదాడ, మార్చి 06(తెలంగాణ పత్రిక):

మున్సిపాలిటీలోని 16వవార్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా ఎజాజుద్దీన్ కలిసి శుక్రవారం వార్డులో పర్యటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులోని గల్లీ గల్లీలో ఫాగింగ్ దోమల మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తా..!

- జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షులు మహమ్మద్ సందాని

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక:



జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సమస్యల పరిష్కారమే దేహంగా పని చేస్తానని జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ సందాని అన్నారు. గెజిటెడ్ అధికారులు వారి యొక్క సమస్యలను జిల్లా కమిటీ దృష్టి నుండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చర్చించి పరిష్కరించేందుకు తన సహాయ సహకారాలతో పాటు జిల్లా కమిటీ ఆమోదంతో పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సమస్యలతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పని చేయడం తన లక్ష్యమన్నారు. గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల ను జిల్లా కమిటీ దృష్టికి కానీ తన దృష్టికి కానీ తీసుకు రావాలన్నారు. సమస్యల పరిష్కారం దిశగా జిల్లా కమిటీ పని చేస్తుందన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన సంఘంలో చర్చించి పరిష్కరించడమే జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం పని అన్నారు. సంఘ సమస్యల పరిష్కారమే తమ లక్ష్యంగా పని చేయాల్సిన బాధ్యత సంఘానిదే అని గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ సందాని అన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళిప్రసాద్

పరకాల/గీసుకొండ/ మార్చి 6 తెలంగాణ పత్రిక



గీసుగొండ మండలం గంగదేవి పల్లి గ్రామనికి చెందిన బూత్ అధ్యక్షుడు, మడిశెట్టి,రాము దంపతుల నూతన గృహప్రవేశం కార్యక్రమం లో హాజరు ఐయ్యి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ ఈ కార్యక్రమంలో బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవి, జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు, ప్రధాన కార్యదర్శి సల్ల రాజు, కందికొండ ప్రదీప్, అల్లం కేదారి,మండల కార్యదర్శి మర్రి కుమార్, మర్రి రాజ్ కుమార్,జల్లెల శివ,గడ్డమీద బాలరాజు,కందరి మురళి,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## పచ్చదనం పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి.

- ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు




కోదాడ,మార్చి06(తెలంగాణ పత్రిక):

పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజీవ్ చౌక్ వద్ద మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య పనులు, ఫాగింగ్, మరియు ఫైల్ క్లియరెన్స్ వంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారుల శుభ్రత కోసం మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో స్వీపింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.పట్టణ పారిశుధ్యం మరియు పచ్చదనం పెంపొందించుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల సన్నాహక సమావేశం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మండలంలో పరిశుభ్రతను మెరుగుపరచి ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి మండల ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు డ్రైనేజీ వ్యవస్థ, నల్లా నీటి సరఫరా పరిస్థితులను ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండలంలోని అన్ని గ్రామాలలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మారుతి రెడ్డి మండల మెడికల్ అధికారి సిహెచ్ఓ ఎంఈఓ ఏఈపిఆర్ ఏఈ హౌసింగ్ ఎపిఎం టిఏఎస్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ కాలువ నిర్మాణం పనులు ప్రారంభం

ఆత్మకూరు, మార్చి 06: (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంలోని రెండో వార్డులో సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఉపసర్పంచ్ భాష బోయిన పైడి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్థానిక వార్డు సభ్యులు పార్శ రవీందర్, మాడిశెట్టి ఊర్మిళలతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పైడి మాట్లాడుతూ గ్రామంలో మురుగునీరు సక్రమంగా పారేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సైడ్ డ్రైనేజ్ కాలువ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. బాబు బిక్షపతి ఇంటి వద్ద నుంచి మెయిన్ రోడ్డులో ఉన్న కిరణ్ ఫోటో స్టూడియో వరకు ఈ డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ కాలువ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండో వార్డు ప్రజలకు మురుగునీటి సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపడుతు న్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని పనులు కూడా త్వరలో చేపడతామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించి పనులు త్వరగా పూర్తయ్యేలా చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు వడ్డేపల్లి నరహరి, బాబు బిక్షపతి, వడ్డేపల్లి మార్కండేయ, వొల్లాల రాజు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల సురేష్ యాదవ్





పరకాల/గీసుకొండ/మార్చి 6 తెలంగాణ పత్రిక

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు మచ్చాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ జెడ్పిహెచ్ఎస్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్షలకు ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు, పెన్సిళ్లు ఇతర ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజీవ్ యూత్ అధ్యక్షులు వేల్పుల సురేష్ యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు నైతిక మద్దతునిచ్చే ఉద్దేశం తోనే ఈ చిన్న కానుకను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.తమకు బాసటగా నిలస్తున్న అసోసియేషన్ సభ్యులకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న వరుణ్ సందేశ్ ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో జరిగిన 1000 మీటర్ల పరుగు పందెంలో వరుణ్ సందేశ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని తన సత్తా చాటారు. వరుణ్ సందేశ్ సాధించిన ఈ విజయానికి గుర్తింపుగా, రాజీవ్ యూత్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోగీసుకొండ మండల విద్య శాఖ అధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ రవీందర్, కరుణ కుమారి,గ్రామస్తులు లక్కర్స్ రవి కుమార్, ఎరుకొండ వాసుదేవుడు యూత్ సభ్యులు గటికే నాగరాజు, పెరుమాండ్ల ప్రవీణ్, నమిండ్ల రవి, పత్తి పాక రఘు, మిథున్ చక్రవర్తి,కునూరు సాయి, బొల్లి ప్రభాకర్, కొల సునీల్, ఉపాధ్యాయులు వి.పద్మజ అన్నపూర్ణ, తిరుపతి రెడ్డి, సంపత్, సురేఖ, సౌందర్య, పీడీ రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బడి బాట పట్టిన సర్పంచ్ మానస





- పాఠశాలలు, అంగన్వాడీల సందర్శన విద్యార్థుల సమస్యల పై ఆరా
- నూతన అంగన్వాడీ భవనాల కోసం చర్యలు తీసుకుంటాం: సర్పంచ్ మానస

వెంకటాపురం, తెలంగాణ పత్రిక,మార్చి 6:

ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ జెజ్జరి మానస శుక్రవారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలోని విద్యార్థులు మరియు చిన్నారులకు అందుతున్న సదుపాయాలు, పోషకాహారం, విద్యా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా పాఠశాలలు మరియు అంగన్వాడీల్లో ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, మధ్యాహ్న భోజనం వంటి పోషకాహారం సకాలంలో అందుతున్నాయా లేదా అని వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం అందేలా అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ సర్పంచ్ మానస, మంచి విద్య ద్వారానే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. “ఈనాటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తు” అని పేర్కొంటూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపకుండా, ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరిగేలా బోధన ప్రమాణాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు ఏవైనా ఉంటే గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను కూడా సందర్శించిన సర్పంచ్ మానస, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లల తల్లులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృత వంటి పోషకాహారం అందుతున్నదా అని తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని కొన్ని గ్రామాల్లో అంగన్వాడీ భవనాల లేమి కారణంగా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని అంగన్వాడీ టీచర్లు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సర్పంచ్ మానస, సంబంధిత అధికారులను సంప్రదించి త్వరలోనే నూతన అంగన్వాడీ భవనాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి మంచి సదుపాయాలు కల్పించడం గ్రామపంచాయతీ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఆరోగ్యం, శుభ్రత, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తామని సర్పంచ్ మానస తెలిపారు. గ్రామంలోని ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్, గ్రామ సెక్రటరీ రాజు, నాయకులు రామకృష్ణ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రక్షణ చట్టం లేకపోవడంతోనే దాడులు

- జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మల శ్రీను
- నేడు బీసీల నిరసన దీక్ష



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06,(తెలంగాణ పత్రిక)

బీసీలకు రక్షణ చట్టం లేకపోవడంతోనే దాడులు జరుగుతున్నాయని, వెంటనే బీసీ చట్టం తీసుకురావాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మల శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు శనివారం ఉదయం 11 గంటలకు మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీల సామాజిక రక్షణ భద్రతకై చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అయన తెలిపారు. ఈ నిరసన దీక్ష ను విజయవంతం చేయాలని బీసీ కులాల అందరికీ విజ్ఞప్తి చేశారు. బీసీలలో అనేక కులాలు కుల వివక్షకు గురైనటువంటి కులాలు అనేకమైనవి ఉన్నవని, సామాజిక రక్షణ భద్రత లేకపోవడం చేత అనేక సంవత్సరాలుగా బీసీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా మొన్న జరిగినటువంటి నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని, బీసీల న్యాయమైన డిమాండ్ ను బీసీల ఉద్యమ ఆకాంక్షను గుర్తించి వెంటనే బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,వేముల అశోక్,రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో గ్రామం అభివృద్ధిలో పయనించాలి..

- బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ మండల కుమారస్వామి..

వీణవంక ప్రతినిధి, మార్చి 6 (తెలంగాణ పత్రిక ).



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కార్యాలయం మొత్తాన్ని శుభ్రం చేయడం జరిగింది. అంగన్‌వాడీ పిల్లలకి కొత్త డ్రెస్‌లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల కుమారస్వామి, ఉప సర్పంచ్ రవీందర్,వార్డుమెంబర్లు, కార్యదర్శి,అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రత్యేక బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభం





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం మార్చ్ 06,( తెలంగాణ పత్రిక)

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో ప్రవేశపెడుతుంది అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శన 2026 మార్చి 07 నుండి మార్చి 15 వరకు జరుగుతుంది. ఈ ప్రదర్శనలో బంగారం,వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో, అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తుంది.ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్య అతిథులు మలబార్ కస్టమర్స్,మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ టీం మెంబెర్స్, ఉన్నత అధికారులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు.ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం మైన్ ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు,వివాహ మరియు పార్టీ సంబరాల కోసం,"ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రేష్యో" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్"హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు,"డివైన" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు. ఈ ప్రదర్శన చందానగర్‌లో 07 మార్చి నుండి 15 మార్చి 2026, వరకు నిర్వహించబడుతుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ళ బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ళ విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ (హెచ్ యుఐడి) హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ,నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

# కోటగిరి అంగన్వాడి టీచర్‌లు సిఐటియు యూనియన్‌లో చేరిక



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 6.

కోటగిరి మండలంలోని అంగన్వాడి వర్కర్లు టీఎన్టీవోస్ నుండి సిఐటియు యూనియన్లు జిల్లా సిఐటియు యూనియన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో చేరడం జరిగిందని ప్రాజెక్ట్ అధ్యక్షురాలు మంగాదేవి తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ మరియు ప్రాజెక్టులు అధ్యక్షురాలు మంగాదేవి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లను అభినందించారు. సిఐటియు యూనియన్ కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటంనిరంతరం చేస్తుందని అన్నారు. నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. సిఐటియు నుండి వెళ్లిన కార్మికులు తిరిగి సీఐటీయూ యూనియన్ లోకి రావడం గొప్ప విషయం అని అన్నారు వారందరికీ అభినందనలు తెలపడం జరిగింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఇచ్చిన వాగ్దానాలు మరిచి కాలయాపన చేస్తుందని అన్నారు. రెండు సంవత్సరాలు అవుతున్న అంగన్వాడీ కార్మికుల వేతనాలు పెంచలేదని అన్నారు. కార్మికులు పనిచేస్తూ రిటైర్మెంట్ అవుతావున్నప్పటికీ 13,500 జీతం ఇస్తూ వెట్టిచాకిరి చేయించడం సరికాదు అని అన్నారు కొద్దిమంది కార్మికులకు లక్షలలో జీతాలు ఇస్తూ మరికొద్దిమందికి మామ మాత్రపు వేతనాలు ఇవ్వడం ఎట్లా సమంజసమని ప్రశ్నించారు ఎన్నికల ముందు వాగ్దానాలు ఇస్తూ ఎన్నికల తర్వాత పాల వ్యాపారం చేయడం వెంటనే అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అదేవిధంగా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు అలాగే రిటైర్మెంట్ అయిన కార్మికులకు ఇస్తానన్నటువంటి రెండు లక్షల రూపాయలు వెంటనే వారి ఖాతాల్లో జమాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉద్యమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు ఏ విజయలక్ష్మి కే కళావతి ఎం సునీత ఎన్ గంగామణి డి విజయ మొదలగువారు పాల్గొన్నారు.

# మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి కార్యాచరణ





- మార్చి 6 నుండి జూన్ 12 వరకు పలు అంశాలపై ప్రజా పాలన
- ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమం..
- గ్రామ స్థాయి నుండి రాష్ట్రం వరకు అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 6 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం బాగుంటేనే మన గ్రామ ఆరోగ్యం బాగుంటుందని దేశ వ్యాప్తంగా కల్తీ ఆహారం వాడకం వల్ల క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతుందన్నారు. నూనె వాడకం తగ్గించాలని లేకపోతే గుండె సంబంధిత వ్యాధులకు అవకాశం కూడా ఉంటుందన్నారు. మన సమస్య తీవ్రం అయ్యే వరకు వేచి చూడవద్దని, మొదటి దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స వల్ల త్వరగా మనం ఆరోగ్యవంతులం కావచ్చని అన్నారు. వైద్య క్యాంపులో బీపి, షుగర్ గుర్తింపు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని , షుగర్‌తో సర్వ రోగాలు వస్తాయని, దీనిని మంచి ఆహారపు అలవాట్లతో నియంత్రణలో పెట్టాలని ఎమ్మెల్యే తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మెరుగైన వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలందరూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునాతన సేవలతో, క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలలో విజయం సాధిస్తూ పేద ప్రజలకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సేవలందిస్తుందని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన నవజాతి శిశువులకు కూడా ప్రత్యేకంగా సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తున్నామన్నారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా వైద్య సేవలను అందిస్తున్నామని వాటిని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్, ఎంపీడీఓ,జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ అధికారులు, పలు గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 11లోపు పాత మెడికల్ ఎక్విప్మెంట్ కొనుగోలుకు కొటేషన్ అందించాలి

- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్



పెద్దపల్లి,ప్రతినిధి మార్చి06 ( తెలంగాణ పత్రిక )

మార్చి 11 లోపు పాత మెడికల్ ఎక్విప్మెంట్ కొనుగోలుకు కొటేషన్ అందించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో గల జిల్లా ఆసుపత్రిలో పనికిరాని పాత మెడికల్ ఎక్విప్మెంట్ విక్రయిస్తున్నామని ఆసక్తి గలవారు సీల్డ్ కొటేషన్ మార్చి 9 నుంచి 11 వరకు అందించాలని, వచ్చిన కొటేషన్లను మార్చి 13న సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఓపెన్ చేయడం జరుగుతుందని, మిగిలిన వివరాలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోని మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అన్ని పని దినాలలో పొందాలని, మిగిలిన వివరాలకు 8499061999, 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికహారం అందించాలి

- సర్పంచ్ మల్లుగారి పద్మ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని నాలుగు అంగన్వాడి సెంటర్లను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ పర్యవేక్షించారు సర్పంచ్ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు అంగన్ వాడి కేంద్రాల లోని వంటగదిలను పరిశీలించారు అంగన్‌వాడి కేంద్రాలను గర్భిణీలు బాలింతలు పిల్లలు వినియోగించుకోవాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని, టీచర్లు సమయపాలన పాటించాలని,సెంటర్లలో ఎమన్నా సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, శ్రావణి, రాధ,శోభారాణి ఆయాలు ఉన్నారు.

# పులి రామక్క కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- గూడూరు గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 06. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యం తో పులి రామక్క మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గూడూరు గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వారి కుటుంబ సభ్యులైన కీర్తిశేషులు పులి నరసయ్య గౌడ్, పులి ఉప్పలయ్య గౌడ్, పులి వెంకన్నగౌడ్ ల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తధానంతరం ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువ గౌడ సభ్యులు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, పానుగంటి రామకృష్ణ గౌడ్, పూజారి సందీప్ గౌడ్, బొల్లికొండ రాజు గౌడ్, పానుగంటి అజయ్ కుమార్ గౌడ్, కోల రంజిత్ గౌడ్, సమ్మట చాణక్య గౌడ్, భీమగాని వేణు గోపాల్ గౌడ్, మేరుగు నరేష్ గౌడ్, వీరితో పాటుగా గౌడ కుల పెద్ద మనుషులు పానుగంటి వీరస్వామి గౌడ్, సమ్మెట సాంబయ్య గౌడ్, బుర్ర జోగులు గౌడ్, పొన్నం వెంకన్న గౌడ్, పూజారి వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐజ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు 99 రోజుల పారిశుద్ధ కార్యక్రమానికి శ్రీకారం






జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)06/03/26

ప్రజా పాలన పట్టణ ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ కార్యక్రమం నేడు ఐజ పట్టణంలో ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ శ్రీ సైదులు గారి ఆధ్వర్యంలో ఐజ పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ , వైస్ చైర్మన్ శ్రీ నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది చీపుర్లు పట్టుకొని స్వయంగా పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పారిశుద్ధతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి పట్టణంలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఐజ పట్టణాన్ని పరిశుభ్రమైన మరియు ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ మున్సిపాలిటీకి చెందిన 20 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపాలిటీ మేనేజర్ గారు, ఏఈ గారు, టౌన్ ప్లానర్లు, మున్సిపాలిటీ సిబ్బంది మరియు వివిధ స్థాయిల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకున్న కుసుమాంజలి సూర్య



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 06. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని గుంజేడు గ్రామంలో, ప్రకృతి ఒడిలో పచ్చని అడుగుల మధ్యన వెలిసిన గుంజేడు శ్రీశ్రీశ్రీ ముసలమ్మ తల్లి దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తోలం వారి ఇలవేల్పుగా, భక్తుల కొంగు బంగారంగా పూజలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ ముసలమ్మ తల్లి మూడు రోజుల జాతర మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగుతోంది. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుసుమాంజలి సూర్య, శ్రీశ్రీశ్రీ గుంజేడు ముసలమ్మ తల్లిని దర్శించుకున్నారు. తోలం వంశీయుల ఆచారాల ప్రకారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ప్రాంత ప్రజలందరికీ ఆ తల్లి చల్లని దీవెనలు ఉండాలని, అందరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యా లతో వర్ధిల్లాలని ఆమె ప్రార్థించారు. పూజ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ నాయక్, గుంజేడు సర్పంచ్ అనంతరావు, ముసలమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న గెల్లు దంపతులు



వీణవంక ప్రతినిధి, మార్చ్ 6 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం దేశాయిపల్లె పిఎస్ కే గార్డెన్స్‌లో జరిగిన తమ బంధువులైన వీరవేన అజేయ్ యాదవ్-సంగీతల వివాహానికి బీ ఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ - శ్వేత దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్‌మండలం ఉప్పల్, గుంటూరు పల్లె, మడిపల్లె గ్రామాలలో పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత




కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 6

గత సంవత్సరం జనవరి నెలలో కథలాపూర్ మార్కెట్లో తన యొక్క రియల్ మీ ఫోన్ పోయినదని గూడూరు విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఅర్ పోర్టల్ నందు నమోదు చేయగా, ఈరోజు అట్టి సెల్ ఫోన్ రికవరీ కాగా, దానిని యజమాని అయిన గూడూరు విజయలక్ష్మి కథలాపూర్ గారికి అందజేసినట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేసినారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కథలాపూర్ మండల పరిధిలోని ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకొన్న ఎడల సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసిన లేదా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసిన అట్టి సెల్ ఫోను తిరిగి అప్పగించబడును అని తెలిపినారు.

## పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**- 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 06 ( తెలంగాణ పత్రిక )

99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో 99 రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతనంగా గెలిచిన స్థానిక నాయకులకు ప్రజలలో మంచి పేరు సుస్థిరం చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, మార్చి 6 నుంచి మార్చి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కౌన్సిలర్లకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య సంబంధించి చేయాల్సిన పనులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకొని వస్తె వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తామని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం తెలియజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గోన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి





**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 06,(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు ఇతర అధికారులతో కలిసి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని, ప్రతి కలెక్టరేట్, రెవెన్యూ, తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ సంబంధిత రిజిస్టర్ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలలో,కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నివేదిక సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, త్రాగునీటి పంపిణీ పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. కలెక్టర్లు విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా సక్రమంగా చర్యలు తీసుకోవాలని, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోని సిఎంఆర్ డెలివరీ బకాయిలు ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సరైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జిల్లా వారిగా, శాఖల వారీగా పైన పేర్కొన్న అంశాలకు సంబంధించిన నివేదిక సిద్ధం చేసి ఉంచాలని, జిల్లా స్థాయిలో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 99 రోజులకు గాను ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, శుక్రవారం నుంచి పారిశుధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ- ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని, భూభారతిలో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వివిధ స్థాయిలలో ఉన్న భవనాలు నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అమృత్ కి సంబంధించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు సానిటరీ ప్యాడ్ కిట్స్ పంపిణి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చి 6

రోటరీ క్లబ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోశుక్రవారం పీఎంశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్ ధరూర్ క్యాంప్ పాఠశాల విద్యార్థినిలకు సానిటరీ ప్యాడ్ కిట్స్ పంపిణి చేశారు. ధరూర్ పాఠశాలలో చదువుతున్న 61 మంది బాలికలకు పునర్వినియోగ సానిటరీ ప్యాడ్ కిట్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,రాజు గైనకాలజిస్టు డాక్టర్లు అరుణ, హరిత, కార్యక్రమ సమన్వయకర్త విద్యా దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్‌నాథ్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, షబానా తదితరులు పాల్గొన్నారు.



# విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**– కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందించాలి.**

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి 6 ( తెలంగాణ పత్రిక )

కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షవిద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలనే ఉద్దేశంతో జిల్లాలో ఉపాధ్యాయులు చేపట్టిన చర్యల వల్ల మంచి పురోగతి సాధించామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల తనిఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ ప్రకారం ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా నమోదు చేయాలన్నారు. విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపెట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవదన్నారు. బట్టి పద్ధతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని. పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్ధతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని, ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి

**– జిల్లా అభివృద్ధి సమిష్టి గా కృషి చేయాలి**

**– అధికారులంతా ప్రజలతో మమేకం కావాలి**

**– ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి**


**– రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ కర్మాగారాలు గనులు మరియు భూగర్భ మంత్రి వర్యులు జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 మార్చి



జిల్లా అభివృద్ధి సమిష్టి గా కృషి చేయాలి.అధికారులంతా ప్రజలతో మమేకం కావాలని జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసి నప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమంను తీసుకొచ్చారు దీన్ని అమలుచ్చేసే భాధ్యత అధికారులదే అన్నారు. వేసవికాలంలో త్రాగునీరు సమస్యరాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమైన ప్రాంతాలలో బోర్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ తాగునీరు సరఫరాకు ప్రతిపదనలు పంపాలన్నారు. అసెంబ్లీలో చర్చించి త్రాగునీరు సమస్య రాకుండా కావలసిన తాత్కాలిక పనుల కోసం అనుమతులు తీసుకుంటాను అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా 10 థీమ్స్ లలో రూపొందించిన కార్యక్రమాలను ఆయా శాఖల ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని వాటితో పాటు 99 రోజుల ప్రణాళికను అన్ని శాఖలచే నిర్వహించాలని సూచించారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫెడ్ వారు నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ ప్రారంభించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రారంభించేలా చర్యలు తీసుకుం టానన్నారు. రెసిడెంటిల్ స్కూల్లలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకునేలా వారిని మానిటర్ చెయ్యాలన్నారు. గుమ్మడిదలలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సోలార్ విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించే సూర్య ఘర్ యోజన పథకం పై రివ్యూ చెయ్యాలన్నారు. ఏటిసిలు త్వరగా నిర్మాణం అయ్యేలా టిజీఐఐసి చర్యలు తీసుకోవలని సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 6 గ్యారంటీలు ప్రజలకు పూర్తిగా అందేలా చూడాలని, నిర్మాణం లో ఉన్నఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించాలని అన్నారు. మన దేశ అవసరాలకు మించి వరి పంట దేశంలో పండుతుందని రైతులు లబ్ధి పొందేలా 30% పంట మార్పిడి చేయించాలన్నారు. అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. విద్యా, వైద్యం చాలా ముఖ్యమని పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవలాందించాలన్నారు. రేషన్ కార్డ్స్, డిజిటల్ హెల్త్ కార్డ్స్ అర్హత ఉన్న పేదలందరికీ అందేలా చూడాలన్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.దుబ్బాకలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలని, కొత్త మండలాల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షా 25 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు.రవాణా శాఖ డ్రైవింగ్ లైషన్స్ ఇచ్చేటప్పుడు రోడ్డు భద్రత నియమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.వివిధ నిర్మాణాలు, రహదారులు, పరిశ్రమలలో కాలుష్యాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నుండి డీజిల్ ను తీసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు సిద్దిపేట పట్టణంలో అర ఎకరం స్థలం కేటాయించాలని, నార్మట్టలో నిర్మించిన ఆయిల్ ఫెడ్ సూచించారు. ఎంపీ సురేష్ షట్కర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంపై గ్రామ స్థాయిలో ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,మహిళలకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలని, వైద్య పోస్టులు భర్తీ చేయాలని,డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయాలన్నారు. ఎంఎల్సి చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ లు ఏర్పాటుచేయాలి. వాహనాలు అధికంగా నడిచే ప్రాంతాల్లో అండర్ పాస్ నిర్మించాలని, అపోజిట్ లో వాహనాలు వెళ్లకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకువాలని, ఆయిల్ ఫామ్అధికంగా సాగు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఒపీ ఫీజులు వసూలు చేయకుండాచూడాలన్నారు.నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. పాల ఉత్పత్తులు పెంచాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు డ్యూప్యుటేషన్లు ఇవ్వోదన్నారు. శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనులు ప్రారంభించాలన్నారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. టి జి ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. బసవేశ్వర ప్రాజెక్ట్ పనులు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలన్నారు . భూములు కోల్పోయిన వారిని ఆదుకోవాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఆయిల్ ఫామ్ పంటలను అభివృద్ధి చేయాలన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 2 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ.. అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిశీలించేందుకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ.. “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక“లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేస్తామన్నారు. ముందుగా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, సిద్దిపేట జిల్లా కలెక్టర్, హైమావతి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన మంత్రి కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు, ,మెదక్ అదనపు కలెక్టర్లు నగేష్ ,మాధురి ,అబ్దుల్ హమీద్ ,మెదక్ మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ప్రణవ్ బాబు



వీణవంక ప్రతినిధి,మార్చి 6( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం జరిగిన పలు వివాహ శుభకార్యాలకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొండపాక గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలసర్పంచులు,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓర్సు బిక్షం, డాక్టర్ ఓర్సు రాజేందర్‌లకు మాతృమూర్తి వియోగం

**– పరామర్శించిన గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 06. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల మేజర్ గ్రామపంచాయతీ పరిధి లోని వడ్డరగూడెం గ్రామానికి చెందిన, ఓర్సు బిక్షం, డాక్టర్ ఓర్సు రాజేందర్ ల మాతృమూర్తి ఓర్సు మైసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన విలువెంటనే వారి గృహానికి వెళ్లి, పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, వార్డు సభ్యులు, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఐ

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 06, తెలంగాణ పత్రిక

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని గుర్తిస్తూ, వారి సాధికారతను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించ బడుతుందని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి. ఈ.జ్యోతి అన్నారు.శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని సిరిసిల్ల అప్పర్ ప్రైమరీ స్కూల్లో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, DLSA శ్రీ. పి.లక్ష్మణాచారి గారి సమన్వయం తో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా జరుపుకుంటామని, మహిళలు కుటుంబం, సమాజం, విద్య, వైద్యం, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాలలో విశిష్టమైన సేవలను అందిస్తూ సమాజ పురోగతికి ఎంతో తోడ్పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, భద్రత మరియు గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు శ్రీ. చింతోజు భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్ల కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బాసాని సంధ్యారాణి నియమకం



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 6 తెలంగాణ పత్రిక

తెలంగాణ బీసీ ప్రజా సంఘం హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బాసాని సంధ్యారాణి ని శుక్రవారం రోజు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు నాయిని భరత్ నియమించారు . హన్మకొండ జిల్లా బీసీ మహిళా కార్యకర్తల సమావేశంలో సంధ్యారాణిని నియమించి ఆమెకు నియామక పత్రం అందజేశారు . కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకురాలు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర మహిళా ఇంచార్జి డాక్టర్ లయన్ పద్మజ దేవి . రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేష్. వరంగల్ నగర యూత్ అధ్యకులు రవి సాగర్ , బీసీ జిల్లా మడిశెట్టి అరుంధతి, సంధ్యా రాణి , హైమ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కొమ్మాలమ్మ తల్లిని దర్శించుకున్న, ఆదివాసీ తలపతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాప లక్ష్మణరావు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 06. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని ఎంచగూడెం లో, శ్రీశ్రీశ్రీ కొమ్మాలమ్మ తల్లి జాతర వైభవంగా నిర్వహిస్తున్నారు. వాసం, అల్లూరు, యాలం వారి ఇంటి ఇలావేల్పైన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆదివాసీ తెలంగాణ రాష్ట్ర తలపతుల సంఘం అధ్యక్షుడు యాప లక్ష్మణరావు,జిల్లా అధ్యక్షుడు భూమయ్య లు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి జాతర పూజారులు ఘనంగా స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు. ఆదివాసీ సంస్కృతి ఉట్టిపడేలా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులను సమకూరుస్తున్నామని, శ్రీశ్రీశ్రీ కొమ్మాలమ్మ తల్లి జాతర ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



కామారెడ్డి, మార్చి 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రానికి చెందిన సాహెబ్ గారి అక్షర- రాకేష్‌ల వివాహానికి దోమకొండ నాయకులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. దోమకొండ లోని పెద్దమ్మ కళ్యాణ మండపంలో వారి వివాహం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కుంచాల శేఖర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి స్వామి, సుధాకర్ యాదవ్, మల్లేష్ యాదవ్, కుమ్మరి రాజు, కుమ్మరి విజయ్, పోతుల రాజు, పిన్నెం రామచంద్రం, అందే గణేష్, గాలి బాలకిషన్, నేతుల అశోక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్యాయత్నం

**- యువకుడి పరిస్థితి విషమం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 06. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలో కుటుంబ గొడవల కారణంగా, ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నాని పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. వివరాలలోనికి వెళితే కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని బొత్తవాని గూడెం గ్రామానికి చెందిన, పులసం సురేందర్ (23) అనే యువకుడు కుటుంబ గొడవలతో మనస్తాపానికి గురైన గురువారం రాత్రి, సుమారుగా 9గంటల సమయంలో సురేందర్ పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే 108 పైలట్ గోవర్ధన్, ఈయంటి మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక చికిత్స అందిస్తూ, యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 6

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని - ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు, కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2026 సంధర్భముగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్ల నందు పనిచేసే మహిళా అధికారులకు, ఉద్యోగులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు శుక్రవారం నాడు ఆటల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిఎం(పర్సనల్) వెల్ఫేర్& సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏజేఎం మురలీధర రావు ముఖ్య అతిధి గా హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఈ ఆటల పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులు పాల్గొనడం చాలా సంతోషం అని అన్నారు. సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనిలో భాగంగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని మహిళా అధికారులకు, ఉద్యోగులకు మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు బాంబ్ ఇన్ సిటీ, పాసింగ్ బాల్ మ్యూజికల్ చైర్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు మార్చి 10 వ తేదీన సాయంత్రం 3.00 గంటల నుండి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగే మహిళ దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమము లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్& సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏజేఎం మురళీధర రావు, డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, ఉమెన్స్ డే ఆర్గనైజర్స్ బి. సుమలత, కే.రమ, డి.శారద జిబి. అరుణ కుమారి, బి.ప్రియాంక, ఏ.అరుణకుమారి, ఎం.సౌమ్య, టి.శాంత కార్పొరేట్ ఏరియా మహిళా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు వారి శేష జీవితంలో సంతోషంగా ఉండాలి





**- వయో వృద్ధుల సంక్షేమానికే డే కేర్ సెంటర్**
**- మెదక్ ఏం ఎల్ ఏ మైనంపల్లి రోహిత్ రావు**
**- ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 మార్చి

మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ గారి ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ కేంద్రాన్ని మెదక్ మైనంపల్లి రోహిత్ రావు,మెదక్ ఫీ రఘునందనరావుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ తను సొంత నిధులతో బ్యాటరీ వెహికల్ ను అందిస్తామన్నారు.ఈ డే కేర్ సెంటర్ ద్వారా మెదక్ జిల్లాలోని వయోవృద్ధులు వారి యొక్క వారి కాలక్షేపం కొరకు వయోవృద్దులు అడుకునే ఆట సామగ్రి, మరియు వార్తా పత్రికలు, పుస్తకాలు, అలాగే వారికి సరదాగా వంట చేసుకుని తినడానికి వంట సామగ్రి కూడా అందుబాటులో ఉంటుందని, వయోవృద్దులు వారి శేష జీవితంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటన్నిటిని వదిలి ఈ డే కేర్ సెంటర్ లో అందరు వయోవృద్ధుల తో సంతోషంగా ఉండవచ్చని వారు తెలియజేశారు. ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమానికే అధికారులందరూ పని చేయాలన్నారు.ఈ డే కేర్ కేంద్రాన్ని సేవాసంఘం స్వచ్ఛంద సంస్థ వారిచే మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమలో మెదక్ మున్సిపల్ చైర్పర్సన్, మెదక్ మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ , సేవాసంఘం స్వచ్ఛంద సంస్థ నుండి సతీష్ , శ్రీధర్ డిసబుల్ సెక్షన్ అధికారి జింక రవీందర్ అలాగే మెదక్ జిల్లాలోని వయోవృద్ధులు పాల్గొన్నారు.


## భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 6

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన లాకవత్ సైదులు తన పెద్ద కూతురైన స్నేహా ను క్రితము ఖమ్మం జిల్లా, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు గ్రామం కట్టుకుంట తండా నివాసి అయిన భూక్య శ్రీధర్ కు ఇచ్చి 2021 జులై 30 న వివాహం జరిపించినారని వారం రోజుల వరకు బాగానే ఉన్నారని భర్త అత్త మామ వేధింపులు భరించలేక ఇంటికి పంపించగా భరించలేక తన ఇంటికి వచ్చిన తర్వాత విషయం సర్ది చెప్పి కుటుంబ సభ్యులతో మాట్లాడి పంపించినారు. అయినా కూడా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని మూడు నెలల క్రితం మా ఇంటికి వచ్చి ఇంటి వద్దనే ఉంటుందని 2, 23 మే 25 తాను తన భార్య కావేరి కూలి పనులకు వెళ్లారు తన ఇంట్లో తన పెద్ద కూతురు స్నేహ చిన్న కూతురు నీలా కొడుకు డేవిడ్ లను ఇంటి వద్ద ఉంచి వెళ్ళినారూ . 2023 మే 20 న. ఉ 11 గంటల ప్రాంతంలో భూక్య శ్రీధర్ పెట్రోల్ తో వచ్చి తన పెద్ద కూతురు అయిన స్నేహా పై పెట్రోలు పోసి నిప్పంటించాడని తన చిన్న కూతురు నీల పక్కింటి లక్ష్మీనారాయణ సెల్ ఫోన్ ద్వారా తన భార్యతో చెప్పగా తన భార్య తనకు చెప్పినదని కాలిన గాయాలతో పడి ఉండగా ఇంటికి వచ్చి చూసి గాయాల తో ఉన్న నా కూతురూ ను హాస్పిటల్ కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేసిన తదుపరి చనిపోయినదని, గార్ల మండలం, పుల్లూరు గ్రామం, కట్టుకుంట తండాకు చెందిన తన భర్త భూక్య శ్రీధర్, అత్త భూక్య అచ్చుమ్మ మామ భూక్య బాసు ఏ భాస్కర్‌ల పై చుంచు చుపల్లి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే. సుమన్ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఇన్స్పెక్టర్ ఏ. రమాకాంత్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన విచారించారు. భూక్య శ్రీధర్ పై నేరం రుజువు కాగా అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల 6 నెలల శిక్ష విధిస్తూ భూక్య అచ్చుమ్మ భూక్య బాసు ఏ భాస్కర్ ల పై నేరం రుజువు కానందున కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్ .వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) హెచ్. సి.లు లచ్చూ , పి సుమన్ లు సహకరించారు.

## జిరాంజీ పథకంని వ్యతిరేకింఢి రాష్ట్ర నాయకురాలు వినోద

తెలంగాణ పత్రిక మార్చి 6



లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ల గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహించిన సమావేశంలో ఉపాధి హామీ పథకానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీ రామ్ జీ పథకం వల్ల కూలీలకు కలిగే నష్టాల గురించి విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నాయకురాలు వినోదముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు భరోసా ఇచ్చే పథకం అని, దానికి బదులుగా తీసుకొచ్చిన కొత్త పథకాల వల్ల కూలీలకు కలిగే సమస్యలను ప్రభుత్వం గమనించాలని తెలిపారు. ముఖ్యంగా కూలీలకు ఇచ్చే బీమా విధానం ఎలా పనిచేస్తుందో, దానివల్ల కార్మికులకు ఎదురయ్యే నష్టాలు ఏమిటో వివరంగా తెలియజేశారు. ఈ సభకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు తేజావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ కూలీల హక్కులను కాపాడుకోవడానికి అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఎంతోమంది కార్మికులకు ఉపాధి లభిస్తోందని, దాన్ని బలహీనపరిచే విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూలీల సమస్యలపై అవగాహన పెంచేందుకు ఇలాంటి సమావేశాలు ఇంకా నిర్వహించాలని నిర్ణయించారు.

# ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించుకోవాలి

**- ఈ నెల 6 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు షెడ్యూల్ విడుదల**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 06, తెలంగాణ పత్రిక**

"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించు కోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎస్ రజిత తెలిపారు. అన్ని వయసుల వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. నిర్దేశిత రోజులలో నాలుగు దశలలో నిర్వహిస్తామని వివరించారు. మొదటి దశలో మార్చి 6 నుండి మార్చి 31 వరకు గర్భిణీలు, వృద్ధులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు తెలంగాణ డయాగ్నొస్టిక్స్ సెంటర్ ద్వారా ఆరోగ్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, ఆర్ బీ ఎస్ కే బృందాలు, ఇతర వైద్య సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు , తల్లులకు అందవలసిన పోషకాహారము,వ్యాధినిరోధక టీకాల పై అవగాహన కల్పించడంతో పాటు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ల పై ఆరోగ్య పరీక్షలు ప్రత్యేక వైద్య నిపుణుల ప్రసూతి స్త్రీ రోగనిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, నేత్ర, కీళ్ల ఎముకల, దంత వైద్య నిపుణులతో పాటు జనరల్ మెడిసిన్ వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదీన గర్భాశయ క్యాన్సర్ రాకుండా స్త్రీలకు హెచ్ పీవీ వ్యాక్సిన్ ఇస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులతో ఈ తేదీల్లో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ నెల (మార్చి) 7వ తేదీన హనుమాజిపేట, 9వ తేదీన కోనరావు పేట, 10వ తేదీన లింగన్నపేట, 11వ తేదీన పోతుగల్, 12వ తేదీన విలాసాగర్, 13 వ తేదీన




ఎల్లారెడ్డిపేట, 14వ తేదీన పెద్దలింగాపూర్, 16వ తేదీన నేరెళ్ల, 17వ తేదీన తంగళ్ళపల్లి, 18వ తేదీన కొదురుపాక, 20వ తేదీన సిరిసిల్లలోని సుందరయ్య నగర్ అర్బన్ హెల్త్ సెంటర్, 23 వ తేదీన సిరిసిల్లలోని అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నగర్, 24వ తేదీన చీర్లవంచ, 25 వ తేదీన బోయినపల్లి, 26 వ తేదీన కోనరావుపేట,28 వ తేదీన పోతుగల్, 30 వ తేదీన విలాసాగర్, ఈ నెల (మార్చి) 31 వ తేదీన సిరిసిల్లలోని సుందరయ్య నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య ఆరోగ్య శిబిరాలు, పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత తెలిపారు.

# బాలమేళా పోటీల్లో నిమ్మలగూడెం విద్యార్థుల ప్రతిభ





**- బాలమేళా పోటీలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి**

**- ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మద్దెల శివకుమార్**

**కొత్తగూడెం, ఆర్ సి మార్చి 6 (తెలంగాణ పత్రిక):**

కాంప్లెక్స్ స్థాయి మరియు మండల స్థాయి బాలమేళా 2.0 పోటీలలో నిమ్మల గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు అందుకున్నారు. బాలమేళా వంటి పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మద్దెల శివకుమార్ తెలిపారు. సుజాతనగర్ మండలంలో నిర్వహించిన బాలమేళా పోటీలలో కథ కథనం విభాగంలో మూడో తరగతి విద్యార్థిని విద్య శ్రీ కాంప్లెక్స్ స్థాయిలో మొదటి బహుమతి సాధించగా, నాలుగో తరగతి విద్యార్థిని అక్షయ మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించింది.మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు 2026 ఏప్రిల్ 9న ఆనందగ ఖనిలోని ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల సుజాత నగర్ మండల విద్యాశాఖాధికారి శ్రీమతి లీల మరియు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శ్రీ రామ్మూర్తి సారథ్యంలో నిర్వహించిన ఈ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మద్దెల శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. పోటీల నిర్వహణకు సహకరించిన ఎంఈఓ శ్రీమతి లీల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి మరియు రిసోర్స్ పర్సన్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లీల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి, నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మద్దెల శివకుమార్, ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, నాగమణి, మంగీలాల్, రాందాస్, శేఖర్, పూనం శ్రీనివాస్, నరసింహారావు, రాములు, భీముడు, రాంబాబు, ఆనందరావు, కుమారస్వామి, కిషన్, శ్రావణ్, వంశీ, సుమలత తదితరులు పాల్గొన్నారు

## దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్ పెసరు రాజన్న ముదిరాజ్

**నర్సంపేట మార్చి 6 తెలంగాణ పత్రిక**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామం పీఆర్ ముదిరాజ్ సేవాసమితి వరంగల్ జిల్లా బాధ్యులు, పెద్దలు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ వారి తల్లి తాళ్ళ సుగుణమ్మ దశదిన కార్యక్రమంలో జటబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో పాల్గొని నివాళులు అర్పించారు.సిద్దిపేట జిల్లా మాజీ కౌన్సిలర్ పెసరు రాజన్న మాట్లాడుతూ, "ముదిరాజ్ జాతి నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ సహకారం అందించే తాళ్ళ సుగుణమ్మ చనిపోవడం చాలా బాధాకరం. తల్లిదండ్రుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, తనయుడు తాళ్ళ రవీందర్ జాతి సేవలు చేస్తున్నారు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవాసమితి వ్యవస్థాపక పెద్దలు పెసరు రాజన్న, రాష్ట్ర నాయకులు పులి సదానందం, సింగారపు రామకృష్ణ, పాండవుల మహేష్ అమ్మగారి శ్యామ్, చంద్రయ్యపల్లె ముదిరాజ్ పెద్దలు, పాండవుల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సోడా సమ్మయ్య, గ్రామ కుల బంధువులుతో పాటు బోడ కుమార్,జీర్ర కుమార్,కె.లోకేశ్వర్, ముద్రబోఇన రమేష్ దుగ్గొండి పీఆర్ ముదిరాజ్ సేవాసమితి అధ్యక్షులు జటబోయిన రాజేందర్,



పెండ్యాల కమల్,హాసన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ముదిరాజ్ సమాజంలో సేవా భావం, ఐక్యతను ప్రదర్శించిన ఈ కార్యక్రమం జాతి సేవలకు మరింత ఊపందుకుంటుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజా పాలనలో రాజీవ్ నగర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

**కామారెడ్డి, మార్చి 6 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగం ఈరోజు మన జిల్లాలో 99 రోజులు ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రామారెడ్డి పిహెచ్సి రాజీవ్ నగర్ లో ప్రత్యేక సేవలు ఆరోగ్య కార్యక్రమం నిర్వహించబడినది యూపీఎస్సీ రాజీవ్ నగర్ డాక్టర్ రవీందర్ గౌడ్చేతుల మీదుగా 99రోజుల ఆరోగ్య కార్యక్రమం ప్రారంభించబడినది ఈ కార్యక్రమంలో భాగ్యం గర్భిణుల ఆరోగ్య పరీక్షలు రక్తపోటు షుగర్ పరీక్షలు క్యాన్సర్ పరీక్షలు టీవీ ఎక్స్రే పరీక్షలు కంటి పరీక్షలు మొదలవు మొదలగు పరీక్షలు ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించబడినవి . అదే విధంగా పిల్లల సేకరణ సేవలు హెచ్ఐవి వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమము మార్చి6 నుండి జూన్12 వరకు నిర్వహిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు ఆధ్వర్యంలో రోగులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు యుపిఎస్సి రాజీవ్ నగర్ లో 185మందికి ఆరోగ్య పరీక్షలు అదేవిధంగా పి ఎక్స్ సిరామారెడ్డి లో 122 మందికి ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఇందులో 86 మంది పురుషులు 21 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు 142 మందికి ఆసుపత్రులకు రిఫర్ చేశారు మరియు మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ శిరీష డాక్టర్ ధరావత్ దేవేందర్ డాక్టర్ నాగార్జున డాక్టర్



రమ్య డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్ సమీనా డాక్టర్ సుమన్ రెడ్డి డాక్టర్ సావన్ డాక్టర్ జావేద్రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా ఈరోజు జిల్లాలోని 13 ఎంహెచ్ టి టీములు 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో 1383 విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు మందులు పంపిణీ చేశారు ఎనిమియా కంటి పరీక్షలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తించాలి.



**రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 06 తెలంగాణ పత్రిక.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నట్లు నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవ యువ యూత్ క్లబ్ మరియు మానవ సేవే మాధవ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో ఈ వేదికను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ మహిళలు కేవలం కుటుంబాన్ని నడిపించే శక్తి మాత్రమే కాకుండా విద్య, వైద్యం, రాజకీయాలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేస్తూ దేశాభివృద్ధికి దోహదపడుతున్నారని కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా సేవా భారతి విద్యార్థులచే ప్రదర్శించబడే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మహిళల ప్రతిభను ప్రతిబింబించేలా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు,హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. వేదికను అందించిన శ్రీ మార్కండేయ ట్రస్ట్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్-49 లో ఏసీబీ మెరుపుదాడులు

**- టౌన్ ప్లానింగ్ విభాగం పై ప్రత్యేక దృష్టి అవినీతి ఆరోపణలపై తనిఖీలు**




**రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 6 (తెలంగాణ పత్రిక)**

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్-49 కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు ఆకస్మిక మెరుపుదాడులు నిర్వహించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా అన్ని విభాగాలను పరిశీలించినప్పటికీ, టౌన్ ప్లానింగ్ విభాగం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. సర్కిల్-49 పరిధిలోని పలు విభాగాలపై తనిఖీలు చేపట్టిన ఏసీబీ బృందం ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగంలోని పత్రాలు, ఫైళ్లను పరిశీలించింది. ఈ విభాగానికి ముఖ్య అధికారిగా ప్రాతినిధ్యం వహిస్తున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటరమణ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యకలాపాల పై గత కొంతకాలంగా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో పలు వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలు, అలాగే బాధితుల నుంచి అందిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని ఈ తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. నిర్మాణ అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు వంటి అంశాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు ఫైళ్లు, రికార్డులు, కంప్యూటర్ డేటాను సేకరించినట్లు తెలిసింది. ఈ దాడుల సందర్భంగా సర్కిల్-49లోని అన్ని విభాగాల పనితీరును కూడా అధికారులు పరిశీలించారు. అయితే టౌన్ ప్లానింగ్ విభాగంలో నిర్వహించిన తనిఖీలు ఎక్కువసేపు కొనసాగినట్లు అక్కడి వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ, తనిఖీల్లో లభించిన ఆధారాలపై పూర్తి వివరాలను శనివారం వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

## తాండ్రియాల గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యం అయిన సంఘటనపై మిస్సింగ్ కేసు నమోదు

**కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 6**



కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన కాసారపు హర్తిక్, 22 సం,,లు, అను వ్యక్తి వారం రోజుల క్రితం తన తండ్రి అయిన కాసారపు రాజేశం ఇంట్లో ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటున్నావు ఏదైనా పని చూసుకో అని మందలించినందుకు ఎవరికి చెప్పకుండా ఎక్కడికో వెళ్లి పోయినాడు అని తన తండ్రి అయిన కాసారపు రాజేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలిపినారు.

## బోధనలో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యక్రమం ప్రారంభమైంది..




తెలంగాణ పత్రిక. ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం ఫిబ్రవరి 6.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈరోజు ప్రజా పాలన ప్రగతి ప్రాణానికి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఈరోజు మార్చ్ ఆరవ తారీకు నుండి. 99 రోజుల కార్యక్రమం బోధనలో 35.వ వార్డు నుండి చైర్మన్ పద్మజ శరత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది బోధన్ మున్సిపల్ వార్డులలో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా తాను దగ్గర ఉండి ఇట్టి కార్యక్రమంలు చేయించడం జరుగుతుందని ఆమె అన్నారు ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ మేనేజర్ రమేష్ శానిటేషన్ ఎస్సై గణేష్ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు శరత్ రెడ్డి అంకుదాము పాల్ జావిద్ ముషీర్ బాబా మోబిన్. లక్ష్మీ రామ్మూర్తి. మున్సిపల్ ఏ ఈ లు సిబ్బంది పాల్గొన్నారు

## పార్ది పేటలో పర్యటించిన ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి



కామారెడ్డి, మార్చి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పార్ది పేట గ్రామంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామంలో స్వచ్ఛంద సేవ చేయుటకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు ప్రతి ఒక్కరు వారి గ్రామాలలో స్వచ్ఛందంగా గ్రామానికి సహకరిస్తే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

నల్లబెల్లి మార్చి 6 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్-ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమానికి సంబందించిన నల్లబెల్లీ మండలంలోని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి పసర గౌండ రవి మాట్లాడుతూ సమస్త గ్రామ పంచాయతీలలో తేది: 06.03.2026 నుండి తేది:15.03.2026 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించుటలో కార్యాచరణ సూచనలు, ఆదేశాలను తెలియజేశారు సమస్త గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం,సంస్థాగత నిర్వహణ, రికార్డుల నిర్వహణ, పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం తేదీ: 06.03.2026 నుండి తేదీ: 15.03.2026 వరకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుటకు గాను రోజువారీగా నిర్వహించవలసిన పనులు (యాక్షన్ ప్లాన్) అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేయడం. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఉన్న పాత సామాగ్రి (స్కార్ప్) తొలగించడం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మార్కెట్లు, హాస్టళ్లు, బస్టాండ్లు ఇతర ప్రభుత్వ సంస్థల. ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేయడం పై 100% ప్రధారం సేకరణ, కంపోస్ట్ షెడ్ల నిర్వహణ పనులు పేరుకుపోయిన ఘన వ్యర్థాలను షోలిడ్ వేస్ట్ తొలగించడం. ఈ వెస్ట్ (ఈ-వెస్ట్) సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం. ప్రకృతి వనాల నిర్వహణ. రోడ్ల శుభ్రత డ్రైనేజీలలో పూడిక తీత పనులు. అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ సున్నం చల్లడం. నీరు నిల్వ ఉండకుండా డ్రైన్-ఎండ్ సోక్ పిట్స్ నిర్వహణ. ఓవర్ హెడ్ ట్యాంకుల ఓహెచ్ ఎస్ఆర్ శుభ్రత క్లోరినేషన్, వాడుకలో లేని, ప్రమాదకరంగా ఉన్న పాత బావులు బోరు బావులను పూడ్చివేయడం. ఎక్కువ చెత్తను ఉత్పత్తి చేసే వ్యాపారులు, ఫంక్షన్ హాల్ యజమానులతో సమావేశం. గ్రామ పంచాయతీ ఆస్తుల నిర్వహణ కార్యాలయాల తనిఖీ, 'ఫ్రైడే - డ్రై డే' పాటించడం. చెరువులు కుంటల శుభ్రత. దోమల నివారణకు అన్ని గ్రామాల్లో ఫాగింగ్ ఫగ్గింగ్ చేయడం. నర్సరీ పనుల పర్యవేక్షణ. వీధి కుక్కల సర్వే, వాటికి టీకాలు వేయడం సంతానోత్పత్తి నియంత్రణ చర్యలు. పారిశుధ్య కార్మికులకు సానిటరీ వర్క్ సన్మానం. పి పి ఈ కిట్ల పంపిణీ వారికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ. చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎమ్సుధాకర్ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,6




అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమగ్ర ప్రణాళికతో అమలు చేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్య ఆరోగ్య సేవల విస్తరణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం తదితర కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కోతులు, వీధి కుక్కల సమస్యలను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సమస్యల పరిష్కారానికి 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ టాక్స్ వసూళ్లను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. రహదారుల భద్రతను మెరుగుపరచేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందించే భోజన వసతుల పై కూడా అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై ప్రతిరోజూ నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యూరియా ఎరువుల సమర్థ వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు బాల్య వివాహాలు బ్రతుకు ఆగం కార్యక్రమం కింద విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. మహిళా సాధికారత దిశగా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మొక్కలు నాటడం, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల మంజూరు, ప్రతి మహిళను స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా చేర్చే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత శాఖల అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యా చరణను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల అమలును జిల్లా స్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తామని, అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పాల్గొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

# నేటి నుంచి 99 రోజులపాటు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక





- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ను విజయవంతంగా నిర్వహించాలి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చైర్మన్, వైస్ చైర్మన్

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 6:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంన్ని విజయవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల పాటు అన్ని ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు పగడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వివరించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను పరిష్కరించాలని పేర్కొన్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలా పలాలు ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో మెరుగ్గా అందాలనే ఉద్దేశంతోనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్న పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కౌన్సిలర్స్‌కి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలి

- టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

కామారెడ్డి, మార్చి 6 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జర్నలిస్టులపై కొందరు నాయకులు తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని టి డబ్ల్యూ జేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు అన్నారు. కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టిన ముత్తగారి శిరీష్ గౌడ్, ముత్తగారి రోజా ల నిర్మాణాన్ని అధికారులు కూల్చివేయడం పట్ల మేము హర్షం వ్యక్తం చేస్తున్నాము. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై తీసుకున్న ఈ చర్యను స్వాగతిస్తున్నామనీ టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి ప్రవీణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి కర్ణాకర్ మరియు నేషనల్కౌన్సిల్ మెంబెర్ శీర్ల వంచ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించిన వార్తా కవరేజ్ కోసం విధులు నిర్వహించడానికి వెళ్లిన జర్నలిస్టులపై శిరీష్ గౌడ్ పోలీసులతో కుమ్మక్కై అధికార దుర్వినియోగం ద్వారా తప్పుడు కేసులు నమోదు చేయించడం ఖండిస్తున్నామన్నారు. తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించిన జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కుల ఉల్లంఘనగా భావిస్తున్నామనీ, ఈ చర్య ద్వారా , ఆర్టికల్ 14 (చట్టం ముందు సమానత్వం), ఆర్టికల్ 19(1)( ఏ ) (భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ - పత్రికా స్వేచ్ఛ), ఆర్టికల్ 19(1)( జి ) ( వృత్తి నిర్వహణ హక్కు ), ఆర్టికల్ 21 (జీవన హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ) లు భంగం పొందాయన్నారు. జర్నలిస్టులపై నమోదు చేసిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలనీ, అక్రమ కేసులు నమోదు చేసిన సంబంధిత పోలీసు అధికారులపై విచారణ చేపట్టాలనీ, జర్నలిస్టులు భయభ్రాంతులు లేకుండా విధులు నిర్వహించేలా రక్షణ కల్పించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఈ విషయంలో సంబంధిత అధికారులు తక్షణం స్పందించి న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఏన్ని రోజులకైనా నిజం నిజమే అవుతుంది, అబద్ధం అబద్దమే అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడబ్ల్యుజేఎఫ్ సభ్యులు కాషా గౌడ్, బాలు, పిట్ల అనిల్ కుమార్,చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టిక బెల్లం ఐదు లీటర్ల నాటు సారా టాటా విస్టా కారు ఒక మొబైల్ ఫోన్ స్వాదినపరుచుకున్న ఎక్సైజ్ శాఖ పోలీసులు

నర్సంపేట మార్చి 6 తెలంగాణ పత్రిక



వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేట పరిధిలో నాటుసారా నియంత్రణ కొరకు ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించి అందులో భాగంగా విస్తృత తనిఖీలను చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముడి పదార్థాల రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారంతో నర్సంపేట మండలం ముత్తోజి పేట వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డి పల్లెకు చెందిన బానోతు రాజన్న టీక్య తండ్రి వీరన్న అనే వ్యక్తి బెల్లం, పట్టిక ను కారులో రవాణా చేస్తూ అధికారులకు పట్టుబడినాడు. అతని వద్ద నుండి 300 కేజీల పట్టిక, 100 కేజీల బెల్లం, ఐదు లీటర్ల నాటుసార టాటా విస్టా కారు, ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేయడం జరిగిందని నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీలలో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి ఎస్సై శార్వాణి సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# 99 రోజుల యజ్ఞాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క (దనసరి అనసూయ )**

కామారెడ్డి ,మార్చి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడిజిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆద్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం శుక్రవారం ఉమ్మడి జిల్లా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ కలెక్టరేట్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంత్రి సీతక్క కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరం కు చేరుకున్న సందర్భంగా పూల మొక్క అందించి స్వాగతం పలికారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' లో 99 రోజుల పాటు జిల్లా యంత్రాంగం ఒక యజ్ఞం లా చేపట్టి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు యుద్ధప్రాతిపదికన ఆయా శాఖల సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందించాలని అన్నారు. ఈ 99-రోజుల కార్యాచరణ ప్రణాళిక 10 ప్రధాన అంశాలతో (థీమ్స్) 1. పరిసరాల పరిశుభ్రత మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ పరిష్కరణ, 2. ఆరోగ్యం, 3. సురక్షితంగా చేరుకోండి , 4. సంక్షేమం, 5. పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్కు నో, 6. రైతులు (వ్యవసాయం), 7. విద్య, 8. యువత మరియు క్రీడలు, 9.మహిళలు, 10 పర్యావరణం, పది థీమ్‌ల పై దృష్టి సారించాలని 99 రోజుల యాక్షన్ ప్లాన్ తయారుచేసి ప్రతి రోజు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంను ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి, జిల్లా స్థాయి. రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని , వచ్చే 99 రోజులు అత్యంత కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ఈ 99 రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ తో పాటు అన్ని విభాగాలు, సాంకేతిక సంస్కరణలు తేవాలి పరిపాలనలో అధునాతన సాంకేతిక నైపుణ్యాలు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పౌరులకు అవసరమైన సేవలన్నింటినీ మరింత సులభతరం చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ఆఫీసుల్లో పారిశుద్ధ్యం, డ్రైవ్ నిర్వహించాలి. 99 రోజుల కార్య క్రమ పురోగతిని వ్యక్తిగతంగా పరిశీ లిస్తా. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తా.అధికారుల పనితీరు లోపాలను సహించనని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం... అమల్లోకి తెచ్చిన ప్రతి పాలసీ విజయం మీపైనే ఉంటాయన్నారు. యాక్షన్ ప్లాన్ 99 రోజుల ప్రణాళిక - ముఖ్య తేదీలు మార్చి 12: సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు శిక్షణ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మహాలక్ష్మి, రుణమాఫీ లబ్దిదారులు, తదితర వాటిని నిర్వహించాలని అన్నారు. ఏప్రిల్ 2: గ్రామ పంచాయితీ స్థాయి, ఏప్రిల్ 16: మండల స్థాయి, మే 2: నియోజకవర్గ స్థాయి, మే 22: జిల్లా స్థాయి, జూన్ 2: రాష్ట్ర స్థాయి, కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నిర్వహించతలపెట్టిన అభివృద్ధి పథకాలు అమలు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను ,శంకుస్థాపనలు, గృహ ప్రవేశాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టి జిల్లాను మొదటి దశలో ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా SP రాజేష్‌చంద్ర,అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వెల కోట్లు కేటాయించాలి

**- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ డిమాండ్**

కామారెడ్డి ,మార్చి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కల్లు గీత వృత్తి రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద ధర్న చేస్తున్నామని దీనికి కామారెడ్డిజిల్లాలో గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈరోజు కామారెడ్డి లో జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో పిలుపు ఇచ్చారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని,ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.ఇది పెంచక పోగా ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా డబ్బులు కూడా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు.850 మందికి 14 కోట్లు ఇవ్వాల్సి ఉంది.ఈ విషయమై స్వయంగా ముఖ్యమంత్రి కి అనేకసార్లు అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకుపోయాము. 2025 జూలై 14వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు బాధితులతో నిరాహార దీక్షలు చేశాము.2025 నవంబర్ 28వ తేదీన వేలాది మంది గీత కార్మికులతో సూర్యాపేటలో గీతన్నల రణభేరి నిర్వహించాం ఫిబ్రవరి 17 న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేయడం జరిగింది అనంతరం ప్రభుత్వం స్పందించి కేవలం 3 కోట్లు మాత్రమే విడుదల చేశారు ఇప్పటివరకు మిగతా 11 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై మరింత ఒత్తిడి చేసి హక్కులు సాధించేందుకు రాష్ట్ర కార్యవర్గం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా పూనుకుందని ఈ ధర్నా కు గీత గౌడ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి. కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలి. పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలి. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలి. నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలి. నేక్లెస్ రోడ్డు లో మూసివేసిన నీరాకేఫ్ ను వెంటనే తెరిపించాలి.నందనములోని ప్రాజెక్ట్ కు తగిన నిధులు కేటాయించి ప్రారంభించాలి. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలి. కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలి. కేంద్ర ప్రభుత్వం సొసైటీ 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయాలి. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. కల్లులోని పోషకాలను, ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. విద్య,ఉద్యోగం,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ,లిక్కర్ షాపుల్లో గౌడులకు 25శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలి. ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలి. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలి. కల్లు షాపులపై నార్కోటిక్స్ ఎక్సైజ్ దాడులను అరికట్టాలి.ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా కార్యదర్శి రాజా గౌడ్, ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, రవీందర్ గౌడ్, స్వామి గౌడ్, సాయ గౌడ్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# మహిళలు ప్రతి రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, మార్చి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ప్రతిభను కనపరుస్తూ సమాజాభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తున్నారని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కార్యాలయంలో టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగుల ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి పునాది అని ఆయన తెలిపారు. ప్రభుత్వము మహిళల అభివృద్ధి, భద్రత, విద్య , ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన అన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు సాగాలని సూచించారు. టీఎన్జీవోస్సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు కార్యాలయాలలో సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. మహిళా ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, టీఎన్జీవోస్ నాయకులు, నరాల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి ముల్కా నాగరాజు, సహాధ్యక్షులు చక్రధర్, కేంద్ర సంఘం బాధ్యులు శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ రాజ్యలక్ష్మి, పోచయ్య, రాజేశ్వర్, సహాయక కార్యదర్శులు రాజమణి, సంతోష్,మహేష్, రాజిరెడ్డి, ప్రవీణ్, దత్తాద్రి, జిల్లా, తాలూక కార్యవర్గ సభ్యులు, కలెక్టరే ఉద్యోగాలు, కళాకారులు, మహిళా ఉద్యోగులు , ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టాలి

**- నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలనీ అనిల్ జైహింద్ యాదవ్ కి విజ్ఞప్తి చేసిన లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 6:(తెలంగాణ పత్రిక):-



జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావలసిన వాటా దక్కనీయకుండా రాష్ట్రంలో కొంతమంది అడ్డుపడుతు న్నారని ఈ యొక్క విషయాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఈరోజు ఏఐసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ గారినీ కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ప్రైవేట్ బిల్లు పెట్టాలని అంతేకాకుండా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసినటువంటి బీసీలకు కాకుండా పార్టీలు మారి వచ్చిన అగ్రకులాలకు అగ్ర తాంబూలం కేటాయిస్తూ కార్పొరేషన్ చైర్మన్లు కేటాయిస్తున్నారని పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని ఎఐసిసి ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ కు వివరించారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



నల్లబెల్లి మార్చి 6 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన నల్లబెల్లి మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు తల్లి ప్రమీల మృతి చెందగా వారి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, నాయకులు పోల్ దాసరి శ్రీనివాస్ మాలోత్ ప్రతాప్, సీనియర్ నాయకులు తేజార్టీ సమయ నాయక్, రేలకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు వెంగళదాస్ రమేష్, నందిగామ గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్, నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్కంపేటలో పూల సాగు పై రైతులకు శిక్షణ



ఆత్మకూర్: మార్చి 06,( తెలంగాణ పత్రిక)

మండలంలోని అక్కంపేట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతులలో పూల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. అనసూర్య మాట్లాడుతూ రైతులకు ఉద్యాన శాఖ ద్వారా అందించే సబ్సిడీ పథకాల వివరాలను తెలియ జేశారు. రైతులు ఆయిల్ పామ్, కూరగాయలు, పూలు తదితర ఉద్యాన పంటలు సాగు చేసి మేలైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త జి. వేణుగోపాల్ పూల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్య రక్షణ చర్యలను వివరించారు. గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య రైతులు శాస్త్రవేత్తలు సూచించిన ఆధునిక పద్ధతులను అనుసరించి ఉద్యాన పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బి. మానస, విస్తరణ అధికారి దేవేందర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు ప్రవీణ్, రంజిత్, భరత్ తదితరులు పాల్గొన్నారు. రైతులు పెండ్లి రమేష్, ముస్కా ఇందిర, ఎరుకల మల్లారెడ్డి, కడుదుల రమణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# జిల్లాకు ప్రతిష్టాత్మకం కోర్టు భవన నిర్మాణం

**- నేడు(శనివారం) శంకుస్థాపన కార్యక్రమం**
**- అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 06, తెలంగాణ పత్రిక

నూతనంగా నిర్మించ తలపెట్టిన కోర్టు భవనాల సముదాయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి మరో ఆకర్షణగా నిలవనుంది. మరో 50సంవత్సరాల అవసరాలు తీర్చేలా అత్యాధునిక వసతులతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి శనివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. పాత కోర్టు స్థానంలోనే సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో రూపుదిద్దుకోనున్న భవనంలో 12 రకాల న్యాయస్థానాలు కొలువుదీరేలా తీర్చిదిద్దనున్నారు. ఒక్కో అంతస్తు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణం జరగనుంది. విశాలమైన కోర్టు హాళ్లు, ప్రతి అంతస్తులు ప్రత్యేకంగా వాష్ రూమ్ లు కక్షిదారులకు వెయిటింగ్ హాళ్లు కనీసం 300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ నూతన భవనం నిర్మించబోతున్నారు. సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు నిర్మాణ శైలితో రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.


**ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమం**

న్యాయస్థాన భవన సముదాయానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేకంగా కోర్టు ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి నీరజ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానాల్లో శంకుస్థాపనలో పాల్గొంటున్నారని వెల్లడించారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లోని న్యాయవాదులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో న్యాయమూర్తులు శ్రీమతి బి పుష్పలత, శ్రీమతి రాధిక జైస్వాల్, శ్రీ పి లక్ష్మణ చారి, శ్రీ ఏ ప్రవీణ్ కుమార్, న్యాయవాదుల సంఘం సిరిసిల్ల వేములవాడ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, సదానందం సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలు





**- మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ దాకా 99 రోజులు వివిధ కార్యక్రమాలు**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- చందుర్తి, వేములవాడ పట్టణంలో ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ, కార్యక్రమాలు**
**- హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 06, తెలంగాణ పత్రిక

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ దాకా చేపట్టనున్న కార్యక్రమానికి చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీకారం చుట్టారు. చందుర్తి లోని ఆసుపత్రిలో శుక్రవారం జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, పిల్లల,కంటి, దంత, ఎముకల వైద్య నిపుణుల వైద్య సేవలను ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం చందుర్తిలోని కేజీబీవీ విద్యార్థులకు హెచ్ పీవీ వ్యాక్సిన్, పరీక్షల సమయంలో ఒత్తిడి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీపీఆర్ పై అవగాహన కల్పించి, ఎలా చేయాలో విద్యార్థులతో చేయించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య, కంటి పరీక్షలు చేశారు.అలాగే చందుర్తి, వేములవాడలో పారిశుధ్య, ఇతర పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, వాటి పై ప్రజలను చైతన్య పరచాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల ప్రజలకు ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కింద ఆరు విభాగాల్లో స్పెషలిస్ట్ వైద్యుల ఆద్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యాలయాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, విద్య అందుతుందని, వారికి ఇప్పటికే కాస్మోటిక్, డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని వెల్లడించారు. ఇప్పుడు విద్యార్థులకు వైద్య పరిక్షలు చేయిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశలో కలలు కనాలని.. వాటిని ఇష్టంతో మంచిగా చదివి సాకారం చేసుకోవాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేశారని తెలిపారు. దానికోసం స్థల సేకరణ జరుగుతుందని చెప్పారు. ఈ విద్యాలయంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. యువత కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ప్రారంబించిందని విప్ తెలిపారు.చందుర్తి గ్రామంలో మొత్తం 67 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, 803 మందికి రూ. 500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 135 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, 363 మంది రైతులకు రుణ మాఫీ చేశామని, 980 మంది రైతులకు రైతు భరోసా అందించామని, గృహ జ్యోతి 845 మందికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నా మని వెల్లడించారు. 43 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద ఏడాదిలో చెక్కులు అందించామని వెల్లడించారు. ఇంకా అర్హులు ఉంటే పథకాలు అందిస్తామని తెలిపారు. త్వరలో నూతన పెన్షన్లు ఇస్తామని చెప్పారు. వేములవాడ పట్టణంలో కోరుట్ల బస్సు స్టాండ్ మార్గంలో రోడ్డు పూర్తి చేశామని తెలిపారు. రూ. 47కోట్లతో శ్రీ రాజ రాజేశ్వర ఆలయం నుంచి మూల వాగు వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చేయిస్తున్నా మని వెల్లడించారు. శ్రీ భీమేశ్వర ఆలయం లో భక్తుల కోసం వసతులు కల్పించా మని పేర్కొన్నారు.జిల్లాలోని కార్మిక, ధార్మిక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మల్రిపల్లి ప్రాజెక్ట్, కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు, కాలువ నిర్మాణ పనులు, ఇతర సాగు నీటి పనులు కొనసాగు తున్నాయని వెల్లడించారు. వేములవాడ నుంచి కోరుట్ల రోడ్డును హ్యామ్ కింద రూ. 160 విస్తరించను న్నామని విప్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 628 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 7,020 మందికి రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నా మని, 3,003 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేశామని, 1,200 మందికి రైతులకు రుణమాఫీ చేశామని, 3,722 రైతు భరోసా మంజూరు చేశామని వెల్లడించారు. 7,147 కుటుంబాలకు గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ అందుతుందని వివరించారు. 80 మంది రైతులకు సన్న వడ్ల బోనస్ అందిందని తెలిపారు. ఏడాది కాలంలో 653 మందికి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ కింద చెక్కులు అందించామని వెల్లడించారు. ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని విప్ పిలుపు నిచ్చారు.అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక మార్చి 3వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి .. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల ప్రణాళిక ప్రకటించారని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్స్ లోపల, బయట పరిశుభ్ర పనులు చేయాలని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయాలని, డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో వివిధ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని వెల్లడించారు. చందుర్తి మండలానికి కేటాయించిన మహిళా సమాఖ్య భవనాలను జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. యువతకు జాబ్ మేళాలు నిర్వహించి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఫార్మర్స్ రిజిస్ట్రీ కింద జిల్లాలోని రైతులు తమ వివరాలు వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీన ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభ ఉంటుందని వెల్లడించారు.విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని స్పష్టం చేశారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాల యాల్లో ప్రత్యేక వైద్య నిపుణుల ఆద్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా పెద్ద అనారోగ్య సమస్య ఉంటే వేములవాడ ఏరియా ఆసుపత్రి, జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రి లో వైద్యం, మందులు అందిస్తామని వెల్లడించారు. విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని, అన్నంతో పాటు అన్ని కూరలు తినాలని సూచించారు. పదో తరగతి, మిగితా తరగతుల విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని దానికి అనుగుణంగా చదవాలని.. రాయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, మంచి స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు, మహిళా సంఘాల సభ్యులు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ ప్రొఫైల్లో భాగంగా వైద్య పరిక్షలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వేములవాడలో ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేసి, ఉగాదికి గృహ ప్రవేశం చేసేలా చూడాలని, పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని సూచించారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్య నారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, ఆసిరెడ్డిపల్లి సర్పంచ్ బొజ్జ మల్లేశం,డీఆర్డీఓ గీత, చందుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, చందుర్తి వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, తహసీల్దార్లు భూపతి, జయంత్ కుమార్, జీసీడీఓ పద్మజ, ఎంపీడీఓ రాధ, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## గీసుకొండ మండల అభివృద్ధి పై మంత్రి కొండా సురేఖతో సర్పంచుల భేటీ



పరకాల/గీసుకొండ/మార్చి 6 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలంలో నిర్వహించిన పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి కొండ సురేఖ ని మర్యాద పూర్వకంగా జిల్లా నాయకులు రాంపురం సర్పంచ్ శ్రీరడం భరత్ ఆధ్వర్యంలో గీసుకొండ సర్పంచులు వంచనగిరి సర్పంచ్ శ్రీ కొమ్ముల కమల బిక్షపతి ,సూర్య తండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర, కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, దశ్రు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి, మనుగొండ సర్పంచ్ పేర్ల శ్రవణ్ కలిసి మండల అభివృద్ధి పనులు గ్రామాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి సమస్యలను శ్రద్ధగా విని వెంటనే సానుకూలంగా స్పందిస్తూ, మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుని ప్రజల సమస్యలను తప్పకుండా పరిష్కరి స్తామని భరోసా ఇచ్చారు.మంత్రి స్పందన పై సర్పంచ్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నర్సింగరావు పల్లి పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం




పాపన్నపేట, ప్రతినిధి మార్చి06:(తెలంగాణ పత్రిక )

పాపన్నపేట మండల పరిధిలోని నర్సింగరావు పల్లి పాఠశాలలో శుక్రవారం రోజు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈఓగా అగ్నివేష్ రాజు,ఎంఈఓగా శ్రీమాన్,హెచ్ఎంగా సుమిత్ర, టీచర్లుగా ప్రదీప్,అశ్విని,అక్షిత,సుజాత, సాయిప్రియ,కిరణ్,రాజు,వంశీ,వ్యవహరించగా, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, టీచర్లు అజయ్ కుమార్, మౌనిక, పాపన్నపేట టీచర్లు నాగరాజు, అనీల్, సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నా కు తపస్ సంపూర్ణ మద్దతు




పాపన్నపేట, ప్రతినిధి మార్చి 06:(తెలంగాణ పత్రిక )

డీఎస్సీ2003లో నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం మార్చి 7 తలపెట్టిన ధర్నాకు తపస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తపస్ నాయకులు మంగ నర్సింలు,మండల అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తులసిరాం, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, డీఎస్సీ2003 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాల కారణంగా దీర్ఘకాలం పాటు నియామకాలకు దూరమై అనంతరం విధుల్లో చేరినప్పటికీ, వారికి పాత పెన్షన్ విధానం వర్తించకుండా చేయడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం. 57 ప్రకారం మరియు ఈ అంశం పై గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఙూజ2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. న్యాయమైన హక్కు సాధన కోసం ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నాలో ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆడబిడ్డ పెళ్ళికి పట్టుచీర అందించిన సర్పంచ్ రాజబోయిన అర్చన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన తొట్ల రజిత నర్సింలు యాదవ్ ల కూతురు పూజిత పెళ్ళికి గ్రామ సర్పంచ్ రాజ బోయిన అర్చన ఆంజనేయులు ఆడబిడ్డ పెళ్లికి పట్టుచీర అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొర్రె సుదర్శన్ వార్డు సభ్యులు నిమ్మల రమేష్ గౌడ్ నాయకులు రత్నాకర్ అనిల్ శ్రీనివాస్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తాం

- ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం
- వార్డు కౌన్సిలరుతో కలిసి వార్డులో పర్యటించిన చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

నర్సంపేట మార్చి 6 తెలంగాణ పత్రిక



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డులో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలరు కాంపెల్లి వీణ-విజేందర్ రెడ్డి తో కలిసి నేడు పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటి ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా అనంతరం ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నేడు ఉదయం 2వ వార్డులో అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు, ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు, ఉదయం వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు, అదే విధంగా 2వ వార్డులో స్థానిక కౌన్సిలరు వీణ-విజేందర్ రెడ్డి గారితో వార్డులో పర్యటిస్తున్నప్పుడు వార్డులో ముఖ్యంగా వాటర్ సమస్య ఉందని గుర్తించడం జరిగిందని పాడైపోయిన బోర్లు అలాగే బావులు రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టామని త్వరలోనే బావులు బోర్ల ద్వారా నీటిని అందిస్తామని అదే విధంగా అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనుల పై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు, ఈ సందర్భంగా అధికారులకు సిబ్బందికి వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న మీ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, సానిటేషన్ ఎస్సై శ్యామ్, 3వ వార్డు కౌన్సిలరు ముత్తినేని వెంకన్న, 4వ వార్డు కౌన్సిలరు బీరం భరత్ రెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ యుగంధర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నవీన్, చిదురాల రాంరెడ్డి, దూపటి కుమార్, కేశపాక సాంబయ్య, ఎండీ రజాక్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

# అఖిలేష్ మరణానికి కారణమైన అలెంబిక్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి

- ఫార్మా కంపెనీల అనైతిక పద్ధతులు ఆపేవరకు పోరాడుదాం
- మెడికల్ రిప్రజెంటేటివ్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి మహేందర్ రెడ్డి

కామారెడ్డి , మార్చి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అలెంబిక్ ఫార్మా కంపెనీలో 23 ఏళ్ల అఖిలేష్ మెడికల్ రిప్రజెంటేటివ్‌గా చేరాడు. కుటుంబానికి తోడుగా ఉండాలని ఎన్నో ఆశలతో ఉద్యోగంలో చేరిన అఖిలేష్, యాజమాన్యం అనుసరిస్తున్న అనైతిక వ్యాపార పద్ధతులకు బలైపోయాడు. యాజమాన్యం పెట్టే వేధింపులు భరించలేక, టార్గెట్లు రీచ్ అయ్యేందుకు అనైతిక పద్ధతులకు పాల్పడాలని జడ్, బి,య్యంరుద్రయ్య మరియు ఇతర మేనేజర్లు చేసిన ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు. చివరికి వేరే కంపెనీలో ఉద్యోగంలో చేరితే, అక్కడ కూడా యాజమాన్యంతో మాట్లాడి నీ ఉద్యోగం తీయించేస్తామని ఫోన్ కాల్‌లో బెదిరించారు. ఈ బెదిరింపులకు భయపడి అఖిలేష్ ప్రాణాలు కోల్పోయాడు. అఖిలేష్ మరణానికి అలెంబిక్ కంపెనీ యాజమాన్యమే బాధ్యత వహించాలి.

మా డిమాండ్లు:

అలెంబిక్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి, జెడి బియ్యంరుద్రయ్యను సంబంధిత మేనేజర్లను తక్షణమే సస్పెండ్ చేయాలి, వారిని అరెస్ట్ చేసి, హత్య కేసు నమోదు చేసి జైలుకు పంపాలి, అఖిలేష్ కుటుంబానికి యాజమాన్యం తగిన నష్టపరిహారం చెల్లించాలి, మిత్రులారాఅఖిలేష్ లాగా ఇంకెందరో బలైపోవాలా? లేక ఎదిరించి పోరాడాలా? ఆలోచించండి. ఈ చావులు అఖిలేష్‌తో ఆగవు. మరో కంపెనీలో మరొకరి ప్రాణం పోకముందే మనం మేల్కోవాలి. ఫార్మా కంపెనీలు తమ లాభాల కోసం అసాధ్యమైన టార్గెట్లు నిర్ణయించి, అవి రీచ్ కాకపోతే మన జీతంలో కొంత వెచ్చించి అయినా అనైతిక పద్ధతుల్లో టార్గెట్ పూర్తి చేయాలని మేనేజర్ల ద్వారా ఒత్తిడి తెస్తున్నాయి. మెడికల్ రిప్స్ జీవితాలతో ఆడుకుంటు న్నాయి. ఫార్మా కంపెనీల అనైతిక వ్యాపార పద్ధతులను అరికట్టే వరకు పోరాడాలి. అఖిలేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మనమంతా ఐక్యంగా పోరాడుదాం. మీ పోరాటానికి టి యం ఎస్ ఆర్ యుఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, షకీల్ పాషా, సహాయ కార్యదర్శులు ఏం సంతోష్, నయీముద్దీన్, కోశాధికారి శ్రీకాంత్, మెడికల్ రిప్రజెంటేటివ్స్ కామారెడ్డి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం

- కమిషనర్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు
- ప్రజా పాలన కార్యక్రమంలో కమిషనర్ నిర్లక్ష్యం....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)06/03/26



ప్రభుత్వ కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపడం లేదని మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు విమర్శ వాటర్ ట్యాంక్‌లో కోతి చనిపోయిన ఘటన పై స్పందించ లేదని చైర్మన్ మంజుల ఆవేదన. ఎండలో నిలబెట్టి కార్యక్రమం నిర్వహించడంతో చైర్మన్, కౌన్సిలర్లు అసంతృప్తి మున్సిపాలిటీలో డ్రైనేజీ, వీధి లైట్లు, శానిటేషన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి. వడ్డేపల్లి మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారి సిడిఎంఏ అడిషనల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు.అయితే ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సరైన ఆహ్వానం ఇవ్వలేదని మున్సిపల్ కమిషనర్ పై ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు నూతన కార్యవర్గం అధికారికంగా బాధ్యతలు స్వీకరించాల్సి ఉన్నప్పటికీ, కమిషనర్ కనీస మర్యాద చూపకపోవడంతో వారు బాధ్యతలు స్వీకరించకుండా కార్యక్రమం నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఇక కార్యక్రమాన్ని ఎండలో నిలబెట్టి నిర్వహించడం కూడా సరైన విధానం కాదని చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. తమ ప్రశ్నలకు కమిషనర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో నూతన కార్యవర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిడిఎంఏ అడిషనల్ డైరెక్టర్ మున్సిపాలిటీలో ఉన్న సమస్యల గురించి చైర్మన్, కౌన్సిలర్లను అడగగా చైర్మన్ మంజుల మాట్లాడుతూ మున్సిపాలిటీలో డ్రైనేజీలు తరచుగా శుభ్రపరచాలని, వీధిలైట్లు లేని ప్రాంతాల్లో వెంటనే ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహిం చాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు పని చేయాలని ఆమె కోరారు. అలాగే మారుతి నగర్ కాలనీలో ఉన్న వాటర్ ట్యాంకులను తరచుగా శుభ్రం చేయకపోవడం వల్ల మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. గత వారం వాటర్ ట్యాంక్ శుభ్రపరిచే సమయంలో అందులో కోతి చనిపోయి అవశేషాలు పడివున్న ఘటన బయటపడిందని తెలిపారు. ఇటువంటి ఘటనలను కమిషనర్ పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిడిఎంఏ అడిషనల్ డైరెక్టర్, మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మంజుల, వైస్ చైర్మన్ సారంద, కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ ఎన్. అజయ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఎన్. ధర్మ, గోపాల్, మున్సిపాలిటీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్ విద్యార్థులకు మోడల్ స్కూల్ సందర్శన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 06, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజున మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ లోని 4&5వ తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలంలోని మండెపల్లిలో గల మోడల్ స్కూల్ సందర్శనకు తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ దూడం రజిని-శ్రీనివాస్ ప్రారంభించారు. సందర్శనలో భాగంగా విద్యార్థులు మోడల్ స్కూల్ లో ఉన్నటువంటి హౌస్ సిస్టం, స్మార్ట్స్, మధ్యాహ్న భోజనం, స్పోర్ట్స్, కెమిస్ట్రీ ఫిజిక్స్, బయాలజీ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, కిచెన్ గార్డెన్ మొదలగు అంశాలను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నందిని, లావణ్య, వేద ప్రకాష్ జోషి, SDC చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ అరుకాల లావణ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బోధన్ మండలంలో. ఇంటర్మీడియట్ పరీక్షల్లో 71. మంది విద్యార్థులు ఆబ్సెంట్..



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం మార్చ్ 6..

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎనిమిదవ రోజు జరుగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యుడు పైమోఉద్దీన్ బృందం తనిఖీ చేసింది మాస్ కాఫీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు బోధన్ మండలంలో. 12 కేంద్రాలు లో మొత్తం.3.035 మందికి. 2964. మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని 71 మంది గైర్హాజరయ్యారని. డిఐఈఓ రవికుమార్ తెలిపారు. నిబంధనల మేరకు పరీక్షలు సజావుగా సాగుతున్నాయని ఆయన అన్నారు.

## నవదంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు




మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 6:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపహాడ్ గ్రామంలో శుక్రవారం శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ నందు పెండ్లి సందడి నెలకొంది. గ్రామానికి చెందిన ప్రముఖులు గోగుల పెద్ద వెంకన్న కుమారుడి వివాహ వేడుక అనంతరం ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నూతన వధూ-వరులను పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆశీర్వదించారు. అనంతరం గోగుల పెద్ద వెంకన్న కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, అమరావతి సైదులు, చౌగాని బిక్షం గౌడ్, పాశం నరసింహ రెడ్డి, కొనకంచి చంద్రశేఖర్ రావు, అలకాని రమణ, మాతంగి రవి, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుక్కడం గ్రామంలో ఫ్యానుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య






మాడుగులపల్లి/నల్గొండ/మార్చి6:(తెలంగాణ పత్రిక):-

ఆవుల మల్లేష్ అనే వ్యక్తి ఫ్యానుకు ఉరివేసుకొని చనిపోయిన ఘటన మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్లగా ఆవుల మల్లేష్ తండ్రి జానయ్య, వయస్సు 41 సంవత్స రాలు, అనే వ్యక్తి గత కొంత కాలంగా తాగుడుకు బానిసై ఏమి పని చేయ కుండా చీటికి మాటికి భార్య తో గొడవపడుతు గురువారం రోజు ఆమెను కొట్టగా, ఆమె (భార్య)అలిగి తన పుట్టిల్లు ఎల్లమ్మ గూడెం వెళ్లిపోగా ఇంట్లో ఎవరు లేనిది అదనుగా చేసుకుని రాత్రి సమయంలో తన ఇంట్లో ఫ్యాన్ కు చిరతో ఉరీ వేసుకుని చనిపోయి ఉండగా, శుక్రవారం ఉదయం తన తమ్ముడు అయిన ఆవుల వెంకన్న చూడగా విషయం తెలిసింది. భార్య శైలజా ఇచ్చిన పిర్యాధుపై మాడ్గులపల్లి మండల ఎస్ఐ క్రిష్ణయ్య ధర్యాప్తు చేపట్టరు అనంతరం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి పంపి అక్కడ పోస్ట్ మార్టం నిర్వహించరు. అనంతరం ఆయన పార్ధివ దేహాన్ని అంతిమ సంస్కారాల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అప్పగించినారు. మృతునికి భార్య, ఇంటర్ చదువుతున్న ఒక కూతురు ఉన్నారు.

## ఉద్యోగ బాద్యతలు స్వీకరించిన సీఐ వెంకటేష్

**- స్వాగతం పలికిన ఎస్సై రాహుల్ రెడ్డి**




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 06, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఇవాళ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఓదెల వెంకటేష్ ఇక్కడ పని చేసిన సిఐ శ్రీనివాస్ గౌడ్ బదిలీ పై వెళ్లారు దీంతో ఎల్లారెడ్డిపేట నూతన సిఐగా ఓదెల వెంకటేష్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించేందుకు రాగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మీయుడికీ అశ్రునివాళి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)06/03/26

సత్యం అంత్యక్రియలకు హాజరై పాడే మోసిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు కన్స్యూమర్ కోర్ట్ కర్నూలు జిల్లా చైర్మన్ కరణం కిషోర్ కుమార్ ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ మాజీ సమన్వయకర్త బోయ సత్యం నాయుడు ఆకాల మరణంతో మృతిచెందడంతో శుక్రవారం చిన్న తాండ్రపాడు గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వాళ్లకు ధైర్యం చెప్పి సత్యం పాడేమోసి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోనీ వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జై నడిగడ్డ యువత జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కుమారుడి వివాహంలో పాల్గొన్న డాక్టర్ గణేష్ గౌటే



తెలంగాణ పత్రిక మార్చి 6

శంషాబాద్ జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య సాక్షి వివాహంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కాంటెస్టెడ్ సిరిసిల్ల ఎమ్మెల్యే డాక్టర్ గణేష్ గౌటే పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో“ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక“ కార్యక్రమం ప్రారంభం.



ఏటూరునాగారం, మార్చి 06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూర్ నాగారం తెలంగాణ ప్రభుత్వము మరియు సిసిఈ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన “ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక“ కార్యక్రమమును తేదీ. 06-03-2026 నుండి 15-06-2026 వరకు వివిధ కార్యక్రమాలను చేయుటకు సంకల్పించినందున దానిని అనుసరించి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మొదటి రోజు కార్యక్రమాన్ని ప్రారంభించగా పది రోజుల షెడ్యూల్లో భాగంగా మొదటి రోజు కళాశాల ఆవరణంలోని ప్లాస్టిక్ ఏరివేత, అనవసర మొక్కల తొలగింపు, చెత్తాచెదారమును తీసివేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్. వెంకటయ్య, జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, జీవవేణి, శ్రీకాంత్,భాస్కర్, భారతి మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం లక్షలాది భక్తుల సందడి

వేములవాడ, తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా:

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శివకళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేసిన శివార్చన వేదికను రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం రాజన్న ఆలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, ధ్వజారోహణం, బలిహరణ వంటి కార్యక్రమాలను వేద మంత్రాల నడుమ అర్చకులు నిర్వహించారు. అనంతరం శివార్చన వేదిక వద్ద ఎదుర్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరుడి తరఫున రామకృష్ణ వరకట్నంగా వెయ్యి కోట్లు కావాలని కోరగా, అమ్మవారి తరఫున ఆలయ ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి అంగీకరించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మంగళవాయిద్యాల నడుమ శ్రీ పార్వతి సమేత రాజరాజేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి కళ్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. ఈ శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించేందుకు సుమారు 50 వేల మందికి పైగా భక్తులు హాజరయ్యారు. కన్యాదాత దంపతులుగా శ్రీ ఈశ్వరగారి సురేష్, శ్రీమతి నాగలక్ష్మి పాల్గొన్నారు. ఆలయం తరఫున ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. వేములవాడ మున్సిపాలిటీ తరఫున గౌరవనీయులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ గారు, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీత బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు త్రాగునీరు, అన్నప్రసాదం వంటి ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించబడిందని ఆలయ ఈఓ శ్రీమతి ఎల్.రమాదేవి తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, భక్తులు,వివిధ శాఖల అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# మేము టైగర్ జితేందర్ రెడ్డి వారసులం

**- ఎంపీ అరవింద్ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు...**
**- భోగ శ్రావణి కుటుంబం అవినీతి మయం...**
**- అరవింద్ పతనం జగిత్యాల నుండే మొదలవుతది...**
**- జగిత్యాలలో నిజామాబాదు ఎంపీకి బీజేపీ సీనియర్ నేతల సవాల్..**

జగిత్యాల , తెలంగాణ పత్రిక మార్చి 6:

జగిత్యాల పట్టణంలో మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ భోగ శ్రావణి కుటుంబం అవినీతికి నిలయమని అటువంటి నాయకురాలికి ఎంపీ అర్వింద్ వత్తాసు పలుకడం దారుణమని జగిత్యాల సీనియర్ బీజేపీ నేతలు ఎంపీ తిరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము 40 ఏళ్ల క్రితమే స్వర్గీయ టైగర్ ముదుగంటి జితేందర్ రెడ్డి తో తుపాకులు పట్టుకుని నక్సలైట్లతో కొట్లాడిన చరిత్ర ఉందని, మేము జితేందర్ రెడ్డి వారసులమని, బీజేపీ అంటే మేము అని చెబుతూ ఇపుడు జగిత్యాలలో బీజేపీ అవినీతి పరుల చేతిలో అబాసూపాలవుతుందని ఎంపీ అర్వింద్ , భోగ శ్రావణిల తిరుపై విరుచుకుపడ్డారు. జగిత్యాలలో శుక్రవారం బీజేపీ నాయకులు ఏసీఎస్ రాజు, సిపెల్లి రవీందర్,కిషోర్ సింగ్,కౌన్సిలర్ ఆరవ లక్ష్మి,ఎడమల వెంకట్ రెడ్డి, అంకార్ సుధాకర్ ప్రమోద్, నాగరాజు, సురేష్, భిక్షపతి,బిట్టు, సతీష్ లు విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జగిత్యాల లో ఎంపీ అర్వింద్ పర్యటనను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మమ్మల్ని ఎంపీ అర్వింద్ కాల్చి పడేస్తామనటే, మేము గాజులు తొడుకొని కూచొమని టైగర్ జితేందర్ రెడ్డికి వారసులమన్న సంఘతి మర్చిపోవద్దని నాయకులు ఎంపికి హితవు పలికారు. రానున్న రోజుల్లో నీ పతనం జగిత్యాల గడ్డ మీద నుంచి మొదలవుతుందని ఎంపీ అరవింద్ ను ఉద్దేశించిబీజేపీ నాయకులు హెచ్చరించారు. భోగ శ్రావణి పెద్ద అవినీతిపరురాలని,ఆమెని చూసి ఏం నేర్చుకోవాలి, వాళ్ల మామ జగిత్యాల ప్రభుత్వ భూములు ఖబ్జా చేశాడని,అది చూసి నేర్చుకోవాల , లేక మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు డీజిల్ కుంభకోణాలు, చెట్ల కుంభకోణం, ఏసీబీ రైడ్స్ ఏం



చూసి నేర్చుకోవాలని ఎంపిని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల డబ్బులు 60 లక్షల వరకు నొక్కేసిన ఇప్పటివరకు ఆమెపై ఎలాంటి చర్య లేకపోవడంతో పాటు కనీసం కమిటీ కూడా వేయలేదని,పార్టీని ఇలా భ్రష్టు పట్టిస్తే మీలాంటి పెద్దలు జోక్యం చేసుకోవాల్సింది పోయి మీరే ఆమెకు వత్తాసు పలకడం దురదృష్టకరమని పేర్కొన్నారు. 90 మంది సర్పంచులు బీజేపీ పార్టీకి చెందిన వారు పోటీ చేస్తే కేవలం ముగ్గురు మాత్రమే గెలిచారని దీన్ని బట్టి బిజెపి జగిత్యాల నియోజకవర్గంలో పార్టీ ఉన్నట్టా లేనట్టా చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎంపీ అరాచకాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణంలో 20 వేలు ఓట్లు వస్తే,మున్సిపల్ ఎన్నికల్లో 11వేల ఓట్లకు పడిపోయిందని, కనీసం భోగ శ్రావణి వార్డు కూడా గెలవలేదనీటే ఆమెని చూసి ఏం నేర్చుకోవాలని ఎంపీని ప్రశ్నించారు. ఇలానే పరిస్థితి కొనసాగితే పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని, అలా కాకుండా ఉండేందుకే మా పోరాటమని చెబుతూ పార్టీని నీలాంటి చీడ పురుగుల నుండి కాపాడుకుంటామని ఎంపీ ని, భోగ శ్రావణి నాయకులు హెచ్చరించారు.

## దేశ వ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో బీసీ కుల గణన చేయాలి

**- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.**

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 6:(తెలంగాణ పత్రిక):-

దేశవ్యాప్తంగా జరగనున్న జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన సమావేశంలో పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ బీసీల మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా గత సంవత్సరం జనగణనతో పాటు కులగణనను కూడా చేపడతామని నిర్ణయం తీసుకున్నారు. కానీ హోం మంత్రిత్వ శాఖ గెజిట్ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వ్యక్తి కులంలో బీసీల కాల పట్టికను నియమించాలని సూచించారు. ఓబీసీ కాలాన్ని ప్రత్యేకంగా చేర్చక పోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో తేలకుంటే బడ్జెట్, విద్యా, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా ఒక హక్కుగా చట్టబద్ధంగా దక్కకుండా పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ కులగణనను కూడా చేర్చాలని లేకపోతే దేశవ్యాప్తంగా జరిగి కులగణనను బహిష్కరిస్తామని అన్నారు.



## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ

గంభీరావుపేట మార్చి 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ లో సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ నేత్రావిష్కరణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. 1976-77 విద్యా సంవత్సరం లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చారు పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ సరస్వతి దేవికి పూజలు నిర్వహించి, అనంతరం శిలా విగ్రహానికి ప్రతిష్ఠ నేత్రావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ విద్యాభ్యాసానికి పునాది వేసిన పాఠశాలకు కృతజ్ఞతాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణను అలవరచుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదం అందించారు.

## రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు. మల్లయ్య యాదవ్

కోదాడ, మార్చి 06 (తెలంగాణ పత్రిక):



మున్సిపల్ తమ్మర బండపాలెం మూడవ వార్డ్ బిఆర్ఎస్ నాయకులు కమతం వెంకటేశ్వరి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బిఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఇఫ్తార్ విందును ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ ఎస్ ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమ పెద్దపిట వేశామని తెలిపారు. మాజీమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలన స్వర్ణ యుగం అని ఆయన తెలిపారు. రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్‌పండుగ నిర్వహించు కోవాలని ముందస్తుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ నాయకులు కోదాటి కృష్ణయ్య, కనకాల శ్రీధర్, కోదాడి నరసింహారావు చిన్నం జాన్ బాబు గుండె రాజేష్ పుట్ట బంతి ఎల్లయ్య సిద్దల కార్తీక్ చిన్నం రవితేజ, ముస్లిం సోదరులు సందు, గోరే మియా వహీద్ స్టార్ వమిర సైదాంబి, మస్తాన్ నాగుల మీరా తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.